నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం
14 జనవరి
2024
పేజీలు 12
# అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్


వైసీపీ ప్రభుత్వంలోనే..

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

## ఉద్యోగులకు గుర్తింపు

వివరాలు 2లో




## తగ్గేదేలే..





పోలీసు హెచ్చరికలు బేఖాతరు

బరులు సిద్ధం చేస్తున్న నిర్వాహకులు

సాంప్రదాయ క్రీడల ముసుగులో కోడి పందాలు, జూదం, గుండాట, చిత్తులాట, నంబర్ పందాలు

2లో



నా కుమారుడు పెళ్లికి

## రండి..

చంద్రబాబుకు శుభలేఖ అందించిన షర్మిల

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : టీడీపీ అధినేత చంద్రబాబును ఏపీ సీఎం జగన్ సోదరి, కాంగ్రెస్ నేత వైఎస్ షర్మిల శనివారం కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి తన కుమారుడి వివాహానికి రావాలని ఆహ్వానించారు. అనంతరం మీడియాతో 2





# తగ్గేదేలే..

## పోలీసు హెచ్చరికలు బేఖాతరు

## బరులు సిద్ధం చేస్తున్న నిర్వాహకులు

## సాంప్రదాయ క్రీడల ముసుగులో కోడి పందాలు, జూదం, గుండాట, చిత్తులాట, నంబర్ పందాలు

**మొవ్వ మేజర్ న్యూస్:** తెలుగువారికి నూతన శోభతోపాటు సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిభంబించేలా భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగురిద్దుల ఆట, పచ్చని పైరుల కళకళలు, రైతుల లోగిళ్ళలో ధాన్యం, పిండి వంటల గుమగుమలు, బంధుమిత్రుల సందళ్లతో కనువిందు చేసే తెలుగువారి సంక్రాంతి పండుగ కొందరికి కోట్లు కుమ్మరిస్తుంటే కొందరి పేదవారి జీవితాల్లో విషాద భాగ బాధలు మిగులుస్తోంది. దీంతో పోలీసు యంత్రాంగం సాంప్రదాయ క్రీడల ముసుగులో జూదం కోడిపందాలు గుండాట చిత్తులాట నెంబర్ పందాలు పెద్ద బజారు చిన్న బజారు వడ్డీ ఆ సాంఘిక కార్యకలాపాలు వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసినప్పటికీని నిర్వాహకులకు మాత్రం తగ్గేదేలే అంటూ పోలీసులకు సవాళ్లు విసురుతున్నారు. నవ మండలంలో మొవ్వ మండలంలో అయ్యంకి అడ్డరోడ్డు సమీపంలో, కూచిపూడి లోని పెడసనగల్లు రోడ్డులో నిర్వాహకులు బరులు సిద్ధం చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సాంప్రదాయ క్రీడల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తూ పేదల జీవితంలో విషాదం మిగులుస్తోంది అని పోలీస్ అధికారులు కోడిపందాలు జూదం, గుండాట, చిత్తులాట, చిన్న బజారు, పెద్ద బజారు, వంటి అసాంఘిక కార్యకలాపాలకు అనుమతులు లేవని పోలీసు అధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినప్పటికీ నిర్వాహకులు మాత్రం వెనక్కి తగ్గకుండా బరుల సన్నాహాలు చురుగ్గా సిద్ధం చేస్తున్నారు. బరులను జెసిబి లతో చదును చేసి బారి గట్లను ఏర్పాటు చేస్తున్నారు. కోడి పందాలపై కొంతమంది సామాజిక కార్యకర్తలు న్యాయస్థానాలను ఆశ్రయించడంతో కోడి పందాలు నిర్వహిం చకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఇప్పటికే న్యాయస్థానం ఆదేశించింది. దీంతో పోలీసుల ఆదేశాలు నెగ్గుతాయా! నిర్వాహకుల పంతం నెగ్గుతుందా? అని మండల ప్రజలు వేచి చూస్తున్నారు.

## నా కుమారుడు పెళ్లికి రండి



షర్మిల మాట్లాడారు. "ఈ సమావేశానికి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదు. నా కుమారుడు రాజారెడ్డి పెళ్లికి చంద్రబాబును పిలిచేందుకు మాత్రమే వచ్చా. వేడుకకు హాజరై ఆశీర్వదిస్తానని చెప్పారు. మా కుటుంబంలో వివాహాలకు చంద్రబాబును వైఎస్ఆర్ పిలిచారు. క్రిస్మస్ సందర్భంగా లోకేశ్‌కు స్వీట్లు పంపాను. ప్రతి విషయాన్ని రాజకీయాలతో ముడిపెట్టవద్దు. కేటీఆర్, కవిత, హరీశ్‌రావుకు కూడా స్వీట్లు పంపాం. రాజకీయం అనేది మా జీవితం కాదు.. అది మా వృత్తి. ప్రజా పోరాటంలో భాగంగా విమర్శలు చేసుకుంటాం. రాజకీయాల్లో వ్యక్తిగత కక్షలు ఉండకూడదు. స్నేహపూర్వక వాతావరణం ఉండాలి. నాకు ఏ బాధ్యతలు ఇవ్వాలనేది కాంగ్రెస్ పార్టీ ఇష్టం. రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని వైఎస్ఆర్ కోరుకునేవారు. రాహుల్ ప్రధాని అయితేనే మతకలహాలు తగ్గుతాయి" అని చెప్పారు.

## పశుగ్రాసం బంగారమాయే..



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమలో పశుగ్రాసం బంగారం అయ్యింది. ఈ ఖరీఫ్ సీజన్ చివరిలో మించాగ్ తుఫాన్ కారణంగా పంట పోలాలు నేలవాలుగా పడిపోవడంతో వ్యవసాయ పనులు యాంత్రికరణపై ఆధారపడి రైతులు వ్యవసాయాన్ని కొనసాగించారు. దీనితో పశుగ్రాసం బంగారానికి పెరిగినట్లు అధిక ధరలకు రైతులు విక్రయిస్తున్నారు. గత సంవత్సరం ఎకరం పశుగ్రాసం 4 నుండి 5 వేల రూపాయల వరకు అమ్మగా, ఈ సంవత్సరం అదే ఎకరం పశుగ్రాసం 7 నుండి 8 వేల రూపాయల వరకు ప్రస్తుతం అమ్మకాలు జరుగుతున్నాయి. మార్చి నెల నాటికి పశుగ్రాసం ఎకరం 10 వేల రూపాయల వరకు చేరుకుంటుందని దీనితో పశువులను పోషించడం భారంగా మారనుందని పశుపోషకులు బహిరంగంగానే వెల్లడిస్తున్నారు. దీనికి తోడు సుదీర్ఘ ప్రాంతాలైన చీరాల, ఒంగోలు వంటి ప్రాంతాల నుండి వచ్చి పశుగ్రాసాన్ని కొనుగోలు చేస్తున్నారు.

# వైసీపీ ప్రభుత్వంలోనే ఉద్యోగులకు గుర్తింపు



## దశాబ్దాల కష్టాలకు జగనన్న పరిష్కారం

## 108, 104 వాహనాల ఉద్యోగులకు అండగా ఉంటాం

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని వెల్లడి

## 108, 104 వాహనాల సిబ్బందితో మంత్రి చర్చలు సఫలం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ప్రభుత్వ ఉద్యోగులందరికీ తగిన గుర్తింపు, గౌరవం దక్కేలా వైసీపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. పలు సమస్యల పరిష్కారం కోరుతూ 104 , 108 వాహనాల ఉద్యోగులు తాజాగా సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ నెల 22 నుంచి సమ్మె నిర్వహించాలని ఉద్యోగులు నిర్ణయం తీసుకోవడంతో.. ఆయా ఉద్యోగ సంఘాల నాయకులతో మంత్రి విడదల రజిని చర్చలు జరిపారు. గుంటూరు కొరిటెపాడు రోడ్డు చంద్రమౌళి నగర్‌లోని తన కార్యాలయంలో మంత్రి విడదల రజిని ఉద్యోగులతో శనివారం ఈ చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ 108, 104 వాహనాల ఉద్యోగులను ఆప్కాస్ లో చేర్చాలనే వినతిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామని చెప్పారు. 104, 108 ఉద్యోగులకు ప్రభుత్వ నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని సంఘాల నాయకులు కోరగా.. వెంటనే ప్రతిపాదనలు తయారుచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఉద్యోగులు కోరుతున్నవాటిలో ప్రధానమైన శ్లాబ్ పద్ధతిని వెంటనే అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి నెలా ఉద్యోగులకు క్రమం తప్పకుండా జీతాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు 104, 108 ఉద్యోగుల జీతాలను సమయానికి అందించేవికావని పేర్కొన్నారు. ఇప్పుడు ప్రతి నెలా జీతాలు విడుదల చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇకపై కూడా ప్రతి నెలా మొదటి వారంలోని ఉద్యోగులందరికీ జీతాలు అందేలా కృషి చేస్తామన్నారు.

### ఉద్యోగులకు ఏ కష్టం రాకుండా చూస్తున్నాం

మంత్రి విడదల రజిని మాట్లాడుతూ 108 ఉద్యోగులు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అత్యవసర సేవలు అందించే విషయంలో 108 సిబ్బంది చేస్తున్న కృషి ఎంతో గొప్పదని చెప్పారు. జగనన్న ప్రభుత్వంలో ఉద్యోగులకు ఏ కష్టం రాకుండా చూసుకుంటున్నామని తెలిపారు. 104, 108 ఉద్యోగులకు అండగా ఉంటామని, ఏ సమస్య లున్న మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా 104, 108 వాహనాలను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చేశారని కొనియాడారు.

ఈ రోజు ఈ రెండు వాహనాలు మన దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఏపీలో మెరుగైన సేవలను ప్రజలకు అందిస్తున్నాయని తెలిపారు. ప్రజలకు ఎలా రాజీ లేకుండా సేవచేస్తున్నామో, అలానే ఉద్యోగులకు కూడా ఏ సమస్యలు రానీకుండా పనిచేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందించారని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారని ఉద్యోగ సంఘాల నాయకులు సమావేశం అనంతరం తెలిపారు. సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నామన్నారు. మంత్రిని కలిసిన వారిలో 108 ఉద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బి.కిరణ్‌కుమార్, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్. మహేష్, సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.శ్రీనివాసరావు, 104 ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వి.ఫణికుమార్, ఉపాధ్యక్షుడు రాంబాబు, అరబిందో సంస్థ నుంచి ప్రాజెక్టు మేనేజర్ ఎంవీ సత్యనారాయణ, జోనల్ మేనేజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాలోకి డబ్బులు జమ కాకపోవడం చాలాదారుణం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి దాదాపు నెల కావస్తున్నా వారికీ వారి ఖాతాలోకి డబ్బులు జమ కాకపోవడం చాలాదారుణమని కృష్ణ తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. మచిలీపట్టణం పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోపు సత్యనారాయాణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే రైతులు ఎంతో సంతోషంగా జరుపుకుంటారు కానీ కొన్న ధాన్యానికి ప్రభుత్వం రైతులకు డబ్బులు వేయకుంటే రైతులు ఎలా పండుగ చేసుకుంటారు అని ప్రశ్నించారు. అదేవిధంగా రైతులకు ఇవ్వవసిన ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వలేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో వ్యవసాయ యంత్ర పనిముట్లు సబ్సిడీ లోన్ కూడా ఇచ్చి రైతులను ప్రోత్సహించింది అన్నారు. ఆనాడు ఎన్నికల్లో రైతులను ఇన్సూరెన్స్ కట్టవద్దని చెప్పి వారి తరుపున ప్రభుత్వమే కడుతుందని చెప్పి నేటికీ రైతులపై ఒక్క రూపాయి కూడా కట్టని ఘనుడు జగనని ఎద్దేవా చేసారు. ఈ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రైతుల వ్యవసాయం చేయలేరని మళ్ళీ చంద్రబాబు నాయుడు హయాంలోనే రైతులు బాగుపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు వేముల శివాజీ, రైతు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పామర్తి లక్ష్మణ్, పట్టణ తెలుగు రైతు అధ్యక్షులు ఆళ్ల మాధవ, టౌన్ రైతు కార్యదర్శి బడే రమణ, జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు గోవాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మునిసిపల్ శానిటేషన్ వర్కర్స్ కు సంక్రాంతి సందర్బంగా బట్టలు, కొబ్బరనూనె, చెప్పులు, సబ్బులు అందజేసిన మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జి పేర్ని కృష్ణమూర్తి, మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మా, డిప్యూటీ మేయర్లు, మాజీ చైర్మన్ సలార్ దాదా, కార్పొరేటర్లు

– మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :



మచిలీపట్నం నియోజక వర్గం ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి ని అభినం దించిన కెడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ మాజీ తన్నీరు నాగేశ్వరావు, కేడీసీసీ డైరెక్టర్ గడిదేసు బాలదాసు తదితరులు.

– మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :

# రెడ్డిగూడెం జనసేన ఆధ్వర్యంలో మండల స్థాయిముగ్గుల పోటీలు



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జనసేనపార్టీ అధ్యక్షులు కొణిదల పవన్‌కళ్యాన్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ రెడ్డిగూడెం మండల అధ్యక్షులు చాపలమడుగు కాంతారావు అధ్యక్షతన మైలవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ అక్కల రామ్మోహన్‌రావు, కృష్ణ పెన్నా జిల్లాల రిజనల్ కో ఆర్డినేటర్ విజయలక్ష్మి, ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శి లక్ష్మీ, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు విజయ్‌బాబు, జనసేన పార్టీ నాయకులు పాములపాటి సుందరరామిరెడ్డి, జిల్లా నాయకులు పర్యవేక్షణలో శనివారం నాడు మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు మొదటి బహుమతిగా టేబుల్ టాప్ గ్రైండర్, రెండవ బహుమతిగా మిక్సి, మూడవ బహుమతిగా ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్లను బహుకరించారు. నాలుగు, ఐదు బహుమతులుగా చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిఫ్ట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన అక్కల రామ్మోహన్‌రావు మాట్లాడుతూ సంక్రాంతి అంటే హింస కాదు కోడిపందాలు, జూదాలు కాదనిరైతులు చేతికి పంట వచ్చి ఎంతో ఆహ్లాదకరంగా ఇంటిని ఆలంకరించుకుని కుటుంబసభ్యులు, కొత్త అల్లుళ్ళు చుట్టాలతో ఆనందంగా జరుకునే పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చెరుకుమల్లి సురేష్, మణికంఠ, రామకృష్ణ, సీతారామయ్య, పరమేశ్వరరావు,, అనంత్‌కుమార్, అన్వేష్, జనసేన పార్టీ రెడ్డిగూడెం గ్రామ అధ్యక్షులు వేణు, నాగులూరు గ్రామ అధ్యక్షులు తోట క్రాంతి బాబు, కూనపరాజుపర్వ గ్రామఅధ్యక్షులు గురిజాల సురేష్, జనసైనికులు, టీడీపీ నాయకులు బొమ్మిన కోటి, అయ్యంకి బాలస్వామి పాల్గొన్నారు.

# తెలంగాణ నుండి ఆంధ్రకు పయనం

**బారులు తీరిన వాహనాలు**

**వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా పోలీసు వారు చర్యలు**









**కంచికచర్ల జనవరి 13 మేజర్ న్యూస్ :** సంక్రాంతికి వరుస సెలవులు రావడంతో తెలంగాణ నుండి ఆంధ్రాకు వాహనాలు బారులు తీరాయి.ప్రభుత్వ ప్రైవేటు సంస్థలకు వరుస సెలవులు రావడంతో వాహనాలు ఆంధ్రకు క్యూ కట్టాయి. ఆంధ్రకు చెందిన వారు తెలంగాణలో పలు ప్రాంతాలలో వృత్తిరీత్యా స్థిరపడినవారు సంక్రాంతి సంబరాలు జరుపుకునేందుకు స్వస్థలాలకు బయలుదేరారు. వారి వారి కుటుంబాలతో ఆనందంగా గడపటానికి పలు రకాల వాహనాలలో ప్రయాణాలు కట్టారు. దీంతో కీసర టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. కిలోమీటర్ మేరకు టోల్ ప్లాజా వద్ద వాహనాలు నిలిచిపోయాయి. శనివారం ఉదయం నుండిక్రమంగా వాహనాల రద్దీ పెరిగింది. వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా నందిగామ రూరల్ సీఐ నాగేంద్ర కుమార్ చర్యలు చేపట్టారు.వాహనదారులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేశారు.వేగం వద్దు నిదానమే ముద్దు అని సూచించారు. ముందు వెళ్లే వాహనంతో పోటీపడి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దు హెచ్చరించారు.సంక్రాంతి వేడుకలు కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలి అని ఆకాంక్షించారు.అధిక వేగం కారణంగా కుటుంబాలలో విషాదం నింపవద్దని హితవు పలికారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుని మరో పక్క వాహనాలను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో సిఐ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గూగుల్ సపోర్ట్‌తో టాలెంట్‌స్ప్రింట్ 'మహిళా ఇంజనీర్స్' ప్రోగ్రామ్ ప్రారంభం

**అర్హులైన మొదటి సంవత్సరం మహిళా ఇంజినీరింగ్ విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం**


TalentSprint announces the launch of the 6th cohort of its Women Engineers Program, supported by Google

**విజయవాడ, జనవరి 13, మేజర్ న్యూస్ :** గ్లోబల్ ఎడ్‌టెక్ కంపెనీ, ట్రాన్స్‌ఫర్మేషనల్ డీప్‌టెక్ ప్రోగ్రామ్‌లను అందించడంలో మార్కెట్ లీడర్ టాలెంట్‌స్ప్రింట్ నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇస్తూ ఉంది. టాలెంట్‌స్ప్రింట్ మహిళా ఇంజనీర్స్ (డబ్ల్యుఈ) ప్రోగ్రామ్‌లోని ఆరో ఎడిషన్ ను ప్రారంభించింది. దేశవ్యాప్తంగా వివిధ సామాజిక, ఆర్థిక నేపథ్యాలు గల మొదటి సంవత్సరం చదువుతున్న మహిళా ఇంజనీరింగ్ విద్యార్థులకు 200 సీట్లను అందిస్తోంది. ఈ ప్రోగ్రామ్ లో చేరే విద్యార్థులకు వంద శాతం స్కాలర్‌షిప్ కలదు. అదనంగా నగదు స్కాలర్‌షిప్ సదుపాయం కూడా ఉంది. ఈ ప్రోగ్రామ్ కింద ఇంజనీరింగ్ చేస్తున్న వారికి లింగ భేదం లేకుండా ప్రోత్సహిస్తోంది. ఈ ఆర్థిక సహాయం ఔత్సాహిక, అర్హులైన మహిళా ఇంజనీర్లకు విద్యా, వృత్తిపరమైన లక్ష్యాలను సాధించడానికి ఉపయోగపడుతుంది. ఈ ప్రోగ్రామ్ కి ఎంపికైన విద్యార్థులు గూగుల్ ఇంజనీర్లతో మెంటార్‌షిప్ ప్రోగ్రామ్‌లు, నెట్‌వర్కింగ్ ఈవెంట్‌లకు యాక్సెస్ పొందుతారు. మహిళా ఇంజనీర్లు తమ భవిష్యత్ సాంకేతిక ఉపాధి రంగాలకు బలమైన పునాదిని నిర్మించుకోనున్నారు. గూగుల్ ప్రారంభమైనప్పటి నుంచి ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా ఉంది. ఈ కార్యక్రమం ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని కోణాలలో మహిళలను శక్తివంతం చేయడం అనే లక్ష్యంతో తయారు చేయబడింది. డబ్ల్యుఈ ప్రోగ్రామ్ అనేది అత్యంత ప్రభావవంతమైన, టెక్ కెరీర్‌లను ఆశించే యువతులకు అవకాశాన్ని అందించడంలో భాగం.

ఈ సందర్భంగా గూగుల్ వీపీ, జీఎం శివ వెంకటరామన్, టాలెంట్ స్ప్రింట్ వ్యవస్థాపక సీఈవో, ఎండీ డాక్టర్ శాంతను పాల్ మాట్లాడుతూ టాలెంట్‌స్ప్రింట్‌లో విద్య తాలూకా శక్తిని విశ్వసిస్తున్నామని తెలిపారు. మహిళా ఇంజనీర్స్ ప్రోగ్రామ్ అడ్డంకులను ఛేదించడంలో మా నిబద్ధతకు తార్కాణమన్నారు. దరఖాస్తు చేయడానికి చివరి తేదీ జనవరి 18, 2024 అన్నారు. ఈ ప్రోగ్రామ్ గురించి మరింత సమాచారం కోసం.. we.talentsprint.com. మరింత సమాచారం కోసం, talentsprint.com సందర్శించండి. మరిన్ని వివరాల కోసం సంప్రదించండి : 9963980259/ 9959154371.



## ఘనంగా చెన్నుపాటి శివయ్య జన్మదిన వేడుకలు

నందిగామ, జనవరి 13, మేజర్ న్యూస్: మండలంలోని రాఘవపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షులు చెన్నుపాటి శివయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ శివారు నుంచి గ్రామంలోని పలు వీధుల్లో డీజే పాటలతో ర్యాలీ నిర్వహించి పలు ప్రాంతాలలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. పలువురు ప్రముఖులు, గ్రామ ప్రజలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త నర్వనేని మురళి, మురళి మిత్రబృందం, గ్రామ టిడిపి అధ్యక్షులు కంభంపాటి సత్యనారాయణ, టిడిపి గ్రామ నాయకులు పెసరమల్లి ఏసు, సుబ్రహ్మణ్యం, దాసు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగు నింపాలి





**ఎమ్మెల్యే డా.జగన్ మోహన్ రావు**

**తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి**

**ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్ కుమార్**

**కంచికచర్ల జనవరి 13 మేజర్ న్యూస్ :** మండలంలోని గండేపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాలు శనివారం ప్రారంభమయ్యాయి ఈ సంబరాలను పురస్కరించుకొని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిటాల రామకోటేశ్వరరావు, నల్లిబోయిన తిరుమల రావు ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాటు పొట్టేళ్ల పందాలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శనివారం ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి కొద్దిసేపు పొట్టేళ్ల పందాలను వీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు, తెలుగుదనం ఉట్టిపడే పండుగని అన్నారు ఈ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. గ్రామీణ వాతావరణం లో ఆహ్లాదకరమైన పోటీలను జరుపుకోవాలని, ఎటువంటి హింస లేకుండా పొట్టేళ్ల పందాలు జరగాలన్నారు. సంక్రాంతి పండుగ అనగానే ఎటు చూసినా బంధువులు, మిత్రులతో ప్రతి ఇల్లు కళకళాడుతుందని ప్రతి ఇంటి ముంగిట మహిళలు రంగవల్లుతో అందంగా అలంకరిస్తారని తెలిపారు హరిదాసుల కీర్తనలతో వీధులు పండగ వాతావరణాన్ని సంతరించుకుంటాయన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## కన్నెగంటి అన్నపూర్ణమ్మకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాళులు



**చందర్లపాడు, జనవరి 13, మేజర్ న్యూస్:** మండలంలోని రామన్నపేట గ్రామంలో దళిత చైతన్య వేదిక అధ్యక్షులు కన్నెగంటి సజ్జనరావు మాతృమూర్తి కన్నెగంటి అన్నపూర్ణమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఆమె భౌతికకాయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో జాప్యం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోళ్ళలో జాప్యంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చల్లపల్లి మండలం వక్కలగడ్డలో ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అధికారుల తీరు రైతులను అవమానపరిచేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొన్న వెంటనే సొమ్ము చెల్లించాలని, బాధ్యత సక్రమంగా నిర్వహించని అధికారులను, సిబ్బందిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాస్తారోకోతో ట్రాఫిక్ భారీగా నిలిచిపోవటంతో చల్లపల్లి సీఐ నాగప్రసాద్, చల్లపల్లి, ఘంటసాల ఎస్ఐలు చినబాబు, శ్రీనివాసు వక్కలగడ్డ చేరుకుని రైతులతో మాట్లాడి రాస్తారోకో విరమింప చేశారు. సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో చర్చించారు.

## నేడు గోదారంగనాథుల కళ్యాణం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గీతామందిరంలో గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవం జరగనుంది. ఆదివారం ఉదయం 10 గంటలకు గీతామందిరం అర్చక స్వామి దివి నరసింహామూర్తి బ్రహ్మత్వంలో శ్రీ గోదారంగనాథ స్వాముల కళ్యాణ మహోత్సం నిర్వహిస్తున్నట్లు మందిర కమిటీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అవనిగడ్డ పంచాయితీ కార్యనిర్వాహణాధికారి తోట శ్రీనివాసరావు- వాణి దంపతులు కళ్యాణ కర్తలుగా శాంతి కళ్యాణ మహోత్సం నిర్వహిస్తారని అనంతరం నీరాజన మంత్ర పుష్పం, మహాదాశీర్వచనాలు, తీర్థప్రసాదాల వితరన తదితర కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసి స్వామి వారిని దర్శించి తరించాలని హరిబాబు, రాములు కోరారు.

## అంగన్వాడీల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంఘీభావం



**నందిగామ, జనవరి 13, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమ్మె 33వ రోజు నందిగామంలో కొనసాగుతుంది. ఈ సందర్భంగా అంగన్వాడీల సమ్మె మద్దతు తెలియజేయటానికి కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బుర్ర కిరణ్ పాలేటి సతీష్ మంద వజ్రయ్య అయిలపోగు భాస్కరరావు గోపు నరేంద్ర సంఘీభావం తెలియజేశారు సమ్మెకు అదేవిధంగా యుటిఎఫ్ నందిగామ సంఘీభావం తెలియజేశారు ఈటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బొద్దుగోలు రమణయ్య ఎన్టీఆర్ జిల్లా మాజీ కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వర శ్రీనివాసరావు తదితరులు సంఘీభావం తెలియజేశారు.

....

# తెలుగు సంస్కృతి, సంప్రదాయాల ప్రతీక సంక్రాంతి





## సంక్రాంతి శోభ ప్రతి కుటుంబంలో వెల్లివిరియాలి
## జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

**భోగి మంటలు.. రంగ వల్లులు.. హరిదాసుల కీర్తనలు...**

విజయవాడ మేజర్ న్యూస్: సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండుగ ప్రతి లోగిలి కి శోభను తెచ్చే పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ. పల్లె పండుగ. రైతుల పండుగ.. ఉపాధి కోసం ఎక్కడెక్కడికో వెళ్లిన జిల్లా ప్రజలు తమ స్వగ్రామాలకు ఆటవిడుపుగా వచ్చి తమ కుటుంబ, సాంస్కృతిక మూలాలకు విలువనిచ్చే పెద్ద పండుగ అని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ ఢిల్లీ రావు శుభాకాంక్షలు తెలిపారు. గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళు, పైరు పచ్చల కళకళలు...రైతు లోగిళ్ళలో ధాన్యం రాశులు.. పిండి వంటల ఘుమఘుమలు.. బంధు మిత్రుల సందళ్ళతో కనువిందు చేసే మనందరి పండుగ సంక్రాంతిని జిల్లాలోని ప్రతి ఇల్లు ఆనందంగా జరుపుకోవాలని ఎస్. ఢిల్లీరావు ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం జిల్లాలోని ప్రతి ఇంటికి అందించడం కోసం జిల్లా యంత్రాంగం నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్నారు. జిల్లాలోని ప్రతి ప్రాంతంలోనూ, ప్రతి మారుమూల పల్లెలోనూ, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని, ఇందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని అన్నారు. జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అధికారులు, ఉద్యోగులు, ప్రజలు ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పండుగ జరుపుకోవాలని ఢిల్లీ రావు శుభా కాంక్షలు అందజేశారు.



## వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



నందివాడ, మేజర్ న్యూస్: వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము ఆదేశాలతో నందివాడ మండలం నూతులపాడు, గొంగళ్ళమూడి, అనమనపూడి గ్రామాలలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని శనివారం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు అనమనపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ సెక్రటరీ బొద్దు కృష్ణ చేతుల మీదుగా ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెనిగండ్ల ఫౌండేషన్ ప్రతినిధులు శంకరపాడు సర్పంచ్ కైలే సుబ్బారావు, మెరుగు ప్రసాద్,బట్టు లాజరు తో పాటు అనమనపూడి గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షంలా కురుస్తున్న మంచు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : గత 2 రోజుల నుండి దివిసీమలో మంచు వర్షంలా కురుస్తూ ఉదయం 9 గంటలు దాటినప్పటికి రహదారులు కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. దివిసీమ వ్యాప్తంగా తెల్లవారుజామున 3 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు మంచు వర్షంలా కురుస్తూనే ఉండటంతో వాహనదారులు ప్రయాణాలు చేయాలంటే ఏ క్షణంలో ఏమి జరుగుతుందో అర్థం కాక ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని ప్రయాణం చేయాల్సిన పరిస్థితిలు ఏర్పడ్డాయి. మంచు దుప్పటిలా కప్పేయడంతో వాహనదారులు లైట్ల సహకారంతో వెళ్ళేందుకు కూడా భయం భయంగానే ప్రయాణాలను సాగించాల్సిన పరిస్థితులు ఏర్పడటం ద్విచక్రవాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనం దగ్గరకి వచ్చే వరకు కూడా కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని 9 గంటల సమయం దాటిన తరువాత మాత్రమే వాహన దారులు ప్రయాణాలను సాగించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

## మైక్రో ఫిల్టర్ పనులకు ప్రారంభం



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : వాడపాలెంలో పదిహేను లక్షలతో నిర్మిస్తున్న మైక్రో ఫిల్టర్ పనులకు ప్రారంభించిన మచిలీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ మృతి ఆక్వా రంగానికి తీరనిలోటు



చల్లపల్లి, మేజర్ న్యూస్: తలశిల శ్రీనివాస్ మృతి ఆక్వారంగానికి తీరనిలోటని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానులు సురేంద్రనాథ్ బెనర్జీ నివాళులర్పించారు. ఇటీవల మృతి చెందిన సాగర్ ఆక్వా శ్రీనుగా అందరికీ సుపరిచితులైన తలశిల శ్రీనివాస్ సంస్మరణ సభ స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పారిశ్రామికవేత్తలు, రాజకీయ వేత్తలు, పుర ప్రముఖులు పాల్గొని శ్రీనివాస్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి కూడా ఆక్వా రంగంపై ఉన్న మక్కువతో ఆక్వా రంగం వైపు అడుగులు వేసి రైతుల మన్ననలు పొందారని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఉపసర్పంచ్ ముమ్మినేని రాజకుమార్, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, కంఠంనేని రవిశంకర్, బలరాం, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తలశిల ఆకాష్, తుమ్మల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్‌కు ఉన్నత వైద్యం కోసం ఆర్థిక చేయూత



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మంగినపూడి గ్రామంలో తీవ్ర అనారోగ్యంతో ఉన్న వన్నెం రెడ్డి శ్రీధర్‌కు ఉన్నతమైన వైద్యం అందించడానికి అంబులెన్స్ ఏర్పాటుచేసి హైదరాబాద్ తరలించిన జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ. నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక పరిస్థితి లేని కారణంగా జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ స్పందించారు. 12 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. మానవతా వాదులు స్వచ్ఛంద సంస్థలు స్పందించి ఆదుకోవాలని బండి రామకృష్ణ కోరారు. వైద్యులతో మాట్లాడి పూర్తిస్థాయి వైద్యాన్ని అందించేందుకు కృషి చేస్తామని బండి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవింద్ నాగేశ్వరరావు, గోవాడ రమేష్, గడ్డంరాజు,మహమ్మద్ సమీర్, కునపురెడ్డి ప్రసాద్, గ్రామస్తులు జనసేన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జనసేన నేత రామకృష్ణ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మన ఊరు మన ఆట కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి సంబరాలు జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ వీర మహిళలు జనసేన నాయకులు నిర్వహించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా కోలాటం, గంగిరెద్దులాట, భోగి మంటలు, చిన్నారులకు భోగి పళ్ళు, మహిళలకు ప్రత్యేకంగా క్విజ్ పోటీలు ముగ్గుల పోటీలు నిర్వహించారు.

## ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : సంక్రాంతి పండుగ పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో సరి కొత్త వెలుగులు నింపాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు పొంది అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## ప్రేక్షకులను అలరించిన హరిచంద్ర నాటకం



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మల్లవోలు గాంధీ బొమ్మ సెంటర్లో జరుగుతున్న ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా 27వ రోజు రాత్రి సత్య హరిచంద్ర నాటకాన్ని ప్రదర్శించారు. ఈ నాటకం ప్రేక్షకులను బాగా అలరించింది నాటకం పూర్తయ్యే వరకు కూడా ప్రజలు ఆసక్తిగా తిలకించారు. మహిళలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యంగా హరిచంద్ర పాత్రధారి బాపట్ల కి చెందిన బ్రహ్మానంద రెడ్డి పాత్రలోజీవించారు చంద్రమతి పాత్రలో గుడివాడకు చెందిన విజయలక్ష్మి నక్షత్ర కుడి పాత్రలో మల్లవోలుకు చెందిన అద్దాల నాంచారయ్య హార్మోనిస్ట్ రాజా తదితర ఆర్టిస్టులు పాల్గొన్నారు.

**మూడవ రోజుకు చేరుకున్న ఎన్టీఆర్ 2 వైఎస్సార్ జాతీయ స్థాయి**

# ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శన





గుడివాడ, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే కొడాలి నాని-కొడాలి చిన్ని సోదరుల ఆధ్వర్యంలో గుడివాడ కే కన్వెన్షన్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న మన ఊరు మన సంక్రాంతి సంబరాల్లో భాగంగా జరుగుతున్న ఎన్టీఆర్ 2 వైఎస్సార్ జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శన మూడవ రోజుకు చేరుకున్నాయి. సేద్య విభాగంలో జరుగుతున్న ప్రదర్శనను ఎన్టీఆర్ 2 వైఎస్సార్ ట్రస్టు సభ్యులు వల్లూరుపల్లి సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో పాల్గొన్న పశుపోషకులకు సుధాకర్ జ్ఞాపికలు అందజేశారు. ఉదయం సేద్య విభాగం, సాయంత్రం సబ్ జూనియర్స్ విభాగంలో ప్రదర్శనలు జరుగుతాయని ట్రస్టు సభ్యులు తెలియచేశారు. ఎడ్ల ప్రదర్శనను తిలకించేందుకు గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన రైతులు, ప్రజానీకం పెద్ద సంఖ్యలో తరలి రావడంతో కే కన్వెన్షన్ ప్రాంగణం కోలాహలంగా మారింది. ట్రస్టు సభ్యులు పాలడుగు రాంప్రసాద్, వల్లభనేని బానుప్రకాష్, ప్రదర్శనల రిఫరీ రాధాకృష్ణ ప్రసాద్, వైసీపీ నాయకులు, ట్రస్టు సభ్యులు ప్రదర్శనను పర్యవేక్షిస్తున్నారు.

# శారీరక దారుఢ్యాన్ని పెంచేవే క్రీడలు - కావటి శివనాగ మనోహర్ నాయుడు



గుంటూరు, మేజర్ న్యూస్ : మానసిక ఒత్తిడిని తగ్గించించి శారీరక ధారుడ్యాన్ని అందించడంలో ఆటలు ప్రధాన పాత్ర పోషిస్తాయని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. శనివారం బి.ఆర్ స్టేడియంలో గుంటూరు మునిసిపల్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను స్తానిక మహమ్మద్ ముస్తఫా తో కలిసి టాస్ వేసి మేయర్ ప్రారంభించారు. అనంతరం యం.యల్.ఎ బౌలింగ్ చేయగా మేయర్ బాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, రోజువారీ పనిలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని ఇష్టమైన ఆటలలో పాల్గొనుట ద్వారా అధిగమించవచ్చునని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆటల ప్రాధాన్యతను గుర్తెరిగి ఆడుదాం ఆంధ్ర ద్వారా ప్రతి ఒక్కరిని క్రీడలలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తున్నారన్నారు. ఆడుదాం ఆంధ్ర ద్వారా స్థానిక క్రీడాకారుల ప్రతిభను లోకానికి చాటి చెబుతున్నారని, దేశంలో ఎక్కడాలేని విధంగా వార్డు/గ్రామ సచివాలయం నుండే క్రీడలను రాష్ట్ర స్తాయి వరకు నిర్వహిస్తున్నారన్నారు. నగర పాలక సంస్థ ఉద్యోగులు కూడా క్రీడలలో పాల్గొనుట శుభపరిణామం అన్నారు. యం.యల్.ఎ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్య రంగాలతో పాటు క్రీడలకు కూడా అధిక ప్రాదాన్యతనిస్తుందని తెలిపారు. ఆడాలనే కోరిక, ప్రతిభ ఉన్నా ఆడుకోడానికి అవకాశం రాణి వారికి ఆడుదాం ఆంధ్ర మంచి వేదికగా నిలుస్తుందన్నారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, గెలుపు విజయాన్ని మాత్రమె ఇస్తుందని, ఓటమి రాబోయే విజయానికి అనుభవంగా ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడా స్పూర్తితో మెలగాలని కోరారు. సదరు కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా, నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ కె. లక్ష్మి శివ జ్యోతి, మేనేజర్ శివన్నారాయణ, యం.హెచ్.ఓ మధుసూదన రావు, నగర్ పాలక సంస్థ ఉద్యోగులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దుగ్గిరాలలో ఘనంగా ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల దోస్త్ వన్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి .గ్రామంలోని డిగ్రీ కళాశాల ప్రాంగణంలో వాలీబాల్, కబడ్డీ ,రన్నింగ్ విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం , క్విజ్ పోటీలు నిర్వహించారు .కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుగ్గిరాల ట్రైన్ డిఎస్పి పి .గీత వెయిట్ లిఫ్టర్ షేక్ సాదియా అల్మాస్ డాక్టర్ కొత్త రవికిరణ్ ,కొత్త శివరామకృష్ణ ప్రసాదు. హాజరై రిబ్బన్ కట్ చేశారు. అనంతరం ట్రైనీ డిఎస్పి గీత కబడి వాలీబాల్ క్రీడలను ప్రారంభించి యువకులను ఉత్సాహపరిచేందుకు వాలీబాల్ ఆడారు. అదేవిధంగా కళాశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యాసరచన ,చిత్రలేఖనం కోలాటం పరిశీలించారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ దుగ్గిరాల ప్రజానీకానికి భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. దోస్త్ ఆధ్వర్యంలో క్రీడలు విద్యార్థులకు వివిధ రకాల పోటీలో నిర్వహించడం ఎంతో సంతోష దాయకమన్నారు



.వెయిట్ లిఫ్టర్ షాదియా మాట్లాడుతూ గ్రామంలో 2013లో దోస్త్ స్థాపించి ట్రస్ట్ ద్వారా ఎన్నో రకాల సేవలను గ్రామంలో చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు. మండలంలోని అన్ని పాఠశాల నుండి 500 మంది విద్యార్థులు వివిధ రకాల ఆటలు పోటీల్లో పాల్గొనడం విశేషం. దోస్త్ సభ్యులు మాట్లాడుతూ భోగి రోజున రంగవల్లులు, క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. గ్రామంలోని అందరూ కలిసికట్టుగా కులమతాలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం పనిచేయడం జరుగుతుందన్నారు. సంస్కృతి సాంప్రదాయాలు ,రైతుల ను గౌరవించే విధంగా రైలుపేటలో భోగి రోజున కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. నేటి తరానికి తెలిసే విధంగా గంగిరెద్దుల విన్యాసాలు హరిదాసు కీర్తనలు భోగి మంటలు రంగవల్లులు పొంగళ్ళు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి రోజున క్రీడలకు సంబంధించి 30 టీం లు హాజ.రై నారు. ఈ కార్యక్రమంలో దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ ,ఎన్ఆర్ఐ జంపాల సుబ్బారావు, గూడూరు వెంకటరావు, నన్నపనేని నాగేశ్వరరావు జంపాల జవహర్ ,కే పూర్ణా దేవి. వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ కొత్త గిరిధర్ , జం పాల నరేంద్ర ,కొండ పనేని చటర్జీ ,గద్దె వాసు, వ ల్లూరు నరసింహారావు, తాడిపోయిన ఏడుకొం డలు, దోస్త్ సభ్యులు. గ్రామస్తులు వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాలతో సీఎం ప్యాలెస్ ముట్టడి - రమాదేవి



పెదకాకాని మేజర్ న్యూస్ : కోటి సంతకాలతో సీఎం ప్యాలస్ ను ముట్టడిస్తామని రాష్ట్ర ఐద్వా ప్రధాన కార్యదర్శి రమాదేవి హెచ్చరించారు. శనివారం మండల కేంద్రమైన పెదకాకాని సెంటర్లో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్స్ యూనియన్ చేస్తున్న సమ్మె 33వ, రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపినేని శివాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మద్దతు తెలిపి మాట్లాడుతూ అంగన్వాడీల చేత వెట్టి చాకిరి చేయించుకుంటూ వారికి కనీస వేతనాలు ఇవ్వడంలేదని, ప్రభుత్వం అంగన్వాడీల పట్ల చిన్నచూపు చూస్తుందని మండిపడ్డారు. అంగన్వాడి మాటలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను విమర్శించారని అన్నారు. అధికారంలోకి రాగానే తెలంగాణ కంటే అదనంగా వెయ్యి రూపాయలు జీతం చెల్లిస్తానని ఎన్నికల ముందు వాగ్దానం చేసిన జగన్మోహన్ రెడ్డి తీరా గెలిచాక మోసం చేశారని ధ్వజమెత్తారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. గ్రాడ్యుటిపై తక్షణమే సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని,మినీ సెంటర్లను,ప్రధాన కేంద్రాలుగా మార్చాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 5 లక్షల పెంచాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులు, ఇతర బకాయలను వెంటనే చెల్లించాలన్నారు. అనంతరం కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి చెందాలి - మాజీ మంత్రి డొక్కా

తుళ్లూరు మేజర్ న్యూస్ : దేవదేవుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి చే%శీ%దాలి అని మాజీ మంత్రి గుంటూరు పార్లమెంటరీ వైసీపీ అధ్యక్షుడు డొక్కా మాణిక్ వరప్రసాద్ పేర్కొన్నారు శనివారం యధావిధిగా రాజధాని ప్రాంతంలో వెంకటేశ్వర స్వామి సన్నిధికి ఆ నవాయితీగా చేరుకుంటున్న మాణిక్ వరప్రసాద్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయనకు ఆలయ కమిటీ తీర్ధ ప్రసాదాలు అందజేశారు ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సుభిక్షంగా ఉండాలని దేవుని వేడుకున్నానన్నారు అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమంలో మంత్రి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నేతలు భక్తులు పాల్గొన్నారు

# అంగన్వాడీలపై కక్షపూరిత చర్యలు దుర్మార్గం - ఆళ్ళ హరి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై ముప్పై మూడు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం కక్ష పూరిత చర్యలకు , బెదిరింపులకు పాల్పడటం దుర్మార్గమైన చర్య అని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. గుంటూరు కలక్టరేట్ ఎదుట జరుగుతున్న అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా జనసేన శ్రేణులు శనివారం సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ అంగన్వాడీలందరూ పేద, దిగువ మధ్య తరగతి ప్రజాలేనన్న విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తించాలన్నారు. చాలీచాలని జీతంతో కుటుంబాలను పోషించుకోలేని స్థితిలో అంగన్వాడీల జీవితాలున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీల సమస్యలను పెద్ద మనసుతో అర్థం చేసుకొని జగన్ రెడ్డి పరిష్కరించాలన్నారు. పంతాలకు, పట్టింపులకు పోయి వారి జీవితాలతో చెలగాటమాడొద్దని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్వాడీ సమ్మె వెనుక రాజకీయ పార్టీలు ఉన్నాయనటం సజ్జల రామకృష్ణ రెడ్డికి తగదన్నారు. సమ్మె వెనుక అంగన్వాడీల వేదన, జీవన పోరాటం ఉందన్నారు. కష్టానికి తగ్గ ప్రతిఫలం అడగటం సజ్జల దృష్టిలో పెద్ద తప్పుగా ఉందని మండిపడ్డారు. ఇప్పటికే రాష్ట్రం లోని అన్నివర్గాల ప్రజలు జగన్ రెడ్డి అసమర్థ, అవినీతి , దుర్మార్గపాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. గద్దెని ఎక్కించిన వారికి ఆ గద్దెని దించటం కూడా బాగా తెలుసున్న విషయాన్ని ముఖ్యమంత్రి ఎంత తొందరగా గ్రహిస్తే అంత మంచిదన్నారు. ఇప్పటికైనా అంగన్వాడీల న్యాయసమ్మతమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో పండగ అనంతరం ఉద్యమాన్ని తీవ్రస్థాయిలో చేపడతామని ఆళ్ళ హరి హెచ్చరించారు. కార్యక్రమంలో రెల్లి యువనేత సోమి ఉదయ్ కుమార్, జనసేన నాయకులు గడ్డం రోశయ్య, గుర్రాల ఉమ, రాజేష్, వెంకట్, సీ ఐ టీ యు నాయకులు కే వెంకటేశ్వర్లు, ముత్యాలరావు, ఉద్యమ నాయకురాళ్ళు రాధా, వెంకాయమ్మ, జెర్సీ, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

# 18న మంగళగిరిలో బీసీ సంకల్ప సభ

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్**



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి బైపాస్ రోడ్డు వద్ద ఈ నెల 18వ తేది సాయంత్రం 4 గంటలకు బీసీ సంకల్ప బహిరంగ సభ నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ అన్నారు. శనివారం సాయంత్రం రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు ఉడతా శ్రీనివాస్, మంగళగిరి పట్టణ అధ్యక్షులు మంద్రు సత్యనారాయణలు వివరాలను వెల్లడించారు. కొత్తగా ఓటు హక్కు పొందిన యువతరానికి దిశా నిర్దేశంగా బీసీలు హక్కులు బీసీలు కోల్పోతున్న రాజ్యాధికారాన్ని బీసీల సత్తా చాటేందుకు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు నేతన్న సర్కిల్ నుండి బైక్ ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. సభలో బీసీ కుల సంఘాల నాయకులు హాజరుఅవుతారని, సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతి గౌడ్ అలా శివాజీ యాదవ్ మంద్రు సత్యనారాయణ, కాట్రు ధనుంజయ్ మాదు నాగదుర్గ మాధు వెంకటేశ్వరరావు జి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు




మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని మంగళగిరి టిడ్కో గృహ సముదాయం వద్ద ముగ్గుల పోటీలు శనివారం నిర్వహించారు. సంక్రాంతి శోభ, తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా 81 మంది మహిళలు పోటీలలో పాల్గొన్నారు. అందమైన ముగ్గులను తీర్చిదిద్ది రంగులు, గొబ్బెమ్మలు మొదలైన అలంకరణ సామాగ్రి తో అలంకరించారు. గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో బయ్యవరపు విజయకీర్తి, పాటిబండ్ల శివరంజని, రోటరీ ప్రతినిధులు ధనలక్ష్మి, అందె రేవంత్, గాజుల శ్రీనివాసరావు, అనిల్ చక్రవర్తి, అందే మురళి, బట్టు వెంకటేశ్వరరావు, పారేపల్లి నిరంజన్ గుప్తా, మాజేటి వంశీకృష్ణ, రామానాధం నాగేశ్వరరావు, టి సతీష్, కొల్లి ఉదయ్, పారేపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాయపాటి రంగబాబు చంద్రబాబు ఫోటోని నేలకేసి కొట్టడం తీవ్రంగా ఖండిస్తున్నాం

తుళ్లూరుమేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పటాన్ని రాయపాటి రంగబాబు నేలకేసి కొట్టడాన్ని తాడి కొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు తోక రాజ వర్ధన్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ రాయపాటి రంగబాబు నారా చంద్రబాబునాయుడు మరియు నారా లోకేష్ పై చేసిన ఆరోపణలను తప్పు పట్టారు. లోకేష్ నీ దగ్గర డబ్బులు తీసుకొనే అంత హీనస్థితిలో లేరన్నారు 2014లో లోకేష్ డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు చేస్తున్నావ్. అప్పటికే లోకేష్ తండ్రి ముఖ్యమంత్రి ఉన్నారన్నా విషయాన్ని గుర్తు చేశారు గతంలో రెండు సార్లు తాతలు తండ్రులు ముఖ్యమంత్రులుగా చేసిన విషయాన్ని జ్ఞప్తికి తెచ్చుకోవాలని హితవు పలికారు మా నాయకుడు పై ఇష్టం వచ్చినట్లు ఆరోపనలు చేస్తే సహించేది లేదన్నారు టిడిపి పార్టీ గౌరవిం చలేదు అంటున్నావ్ ఇంకా ఏం గౌరవించాలి మిమ్మల్ని అంటూ .. రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం అయితే మీ రాజకీయ



మనుగడ కోసం తెలుగుదేశంలోకి వచ్చారు. అయినప్పటికీ మిమ్మల్ని ఆదరించి రెండుసార్లు ఎంపీ అవకాశం ఇచ్చింది. ఇంకా పార్టీ ఏం గౌరవించాలి అన్నారు. 2019 పార్టీ ఓడిపోయిన అప్పటినుండి నువ్వు పార్టీ కార్యక్రమాల్లో గాని పార్టీలో గాని క్రియాశీలకంగా లేకుండా పార్టీ టికెట్ ఇవ్వలేదని విమర్శించే హక్కు లేదున్నారు. నీకు ఇష్టం లేకపోతే గౌరవంగా పార్టీ నుండి తప్పుకొని నీకు ఇష్టమైన పార్టీలో చేరు అది మీకు గౌరవంగా ఉంటుంది. అంతేకానీ మా నాయకులు చంద్రబాబు, లోకేష్ అన్నలను ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఒప్పుకునేది లేదు అన్నారుప్రజాస్వామ్యంలో రాష్ట్ర పౌరులు ఎవరు ఎక్కడి నుంచి అయినా పోటీ చేయవచ్చు అన్నారు. నారా లోకేష్ గారు 2019లో మంగళగిరి నుండి పోటీ చేసి ఓడిపోయినప్పటికీ అక్కడి ప్రజలను వదలకుండా 2019 నుంచి 2024 వరకు ఐదు సంవత్సరాలు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటనలు చేసి నియోజవర్గంలో ప్రతి కుటుంబాన్ని కలిసి వారి కష్టాలను తెలుసుకొని వాటిని తీరుస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎందరికో సహాయ సహకారాలు అందిస్తూ ఎందరికో అండగా నిలబడ్డారు. మంగళగిరిలో నారా లోకేష్ అన్న భారీ మెజార్టీతో గెలవబోతున్నారు. ఆపడం రంగబాబు తరంకాదు అన్నారు.

## కొల్లిపరలో జాతీయ స్థాయి ఎడ్ల పోటీలు ప్రారంభం



కొల్లిపర,మేజర్ న్యూస్: ఎడ్ల పోటీల ప్రారంభంతో సంక్రాంతి పండుగకు కొత్త వెలుగు వచ్చిందని శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలో జాతీయస్థాయి ఎడ్ల పోటీలను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఎడ్ల పోటీల ప్రారంభంతో సంక్రాంతి పండుగకు కొత్త వెలుగు వచ్చిందని అన్నారు. ఏళ్ల నుంచి కొనసాగుతున్న ఈ ఎడ్ల పోటీలు ఈ ప్రాంతానికి ఎంతో పేరు తెచ్చిందని ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయండి - చాంద్ బాషా




గుంటూరు, మేజర్ న్యూస్ : ఉద్యోగులను ప్రాధాన్యత వర్గంగా గుర్తించి గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చాంద్ బాషా ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా . మాట్లాడారు గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అధికారం వచ్చాక ప్రభుత్వం అమలు చేసిందా అని ఉద్యోగులను ప్రశ్నిస్తే కాదనే సమాధానం వస్తుందన్నారు, ఎన్నికల నగారా మోగుతున్న వేళ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను, పి.అర్.సి బకాయిలను, సరెండర్ లీవులను, మెడికల్ రీఎంబర్స్మెంట్ బిల్లులను ఉద్యోగులకు చెల్లించాలని కోరారు.అలాగే 12వ వేతన సవరణ కమిషన్ వేసి నెలలు గడుస్తున్నా వారు బాధ్యత తీసుకుని పని మొదలు పెట్టలేదని, మధ్యంతర భృతి ప్రకటన కూడా ప్రభుత్వం చేయలేదన్నారు. ఉద్యోగులు , పెన్షనర్స్ కుటుంబాలను ప్రభుత్వం ప్రాధాన్యత వర్గంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులకు రావాల్సిన న్యాయమైన డిమాండ్ ల పరిష్కారం కోసం అన్ని ఉద్యోగ సంఘాలతో సమావేశం నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాష , జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీకరిముల్లాషాఖాదరి, నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వర రావు, సంయుక్త కార్యదర్శి జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి ప్రీమియర్ లీగ్ -2 పోటీల్లో జోష్



మంగళగిరి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వార్యాన నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ -2 పోటీలు క్రీడాకారుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతుంది. అబ్బురపరిచే బ్యాటింగ్, బౌలింగ్‌తో క్రీడాకారులు అదరగొడుతున్నారు. ఐదవ రోజైన శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 12 జట్ల మధ్య 6 మ్యాచ్‌లు జరిగాయి. కె.బి.సి యూత్ వర్సెస్ మచ్చ సీసీ మధ్య జరిగిన మ్యాచ్‌లో కె.బి.సి యూత్ విజయం సాధించింది. రైజింగ్ స్టార్స్ వర్సెస్ గ్లాడియేటర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో రైజింగ్ స్టార్స్ జట్టు గెలుపొందింది. పార్క్ రోడ్ లెవెన్ వర్సెస్ పెరియార్(ఉండవల్లి) మధ్య జరిగిన మ్యాచ్‌లో పార్క్ రోడ్ లెవెన్, ఛీమ్స్ వర్సెస్ బాప్టిస్ట్ క్రికెట్ యూత్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో బాప్టిస్ట్ క్రికెట్ యూత్ జట్టు, ఆంధ్ర బుల్లెట్స్(ఈమని) వర్సెస్ సీకే మార్నింగ్ క్రికెట్ ఫ్యామిలీ (మంగళగిరి టౌన్)ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆంధ్ర బుల్లెట్స్ జట్టు, రైడర్స్ లెవెన్ వర్సెస్ ఎన్టీఆర్ మధ్య జరిగిన మ్యాచ్‌లో రైడర్స్ లెవెన్ జట్టు విజయం సాధించాయి. ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.రెండు వేల నగదు బహుమతి, ట్రోఫీ, క్రీడాకారులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు.

## చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు

పెదకాకాని మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు 16 నెంబర్ జాతీయ రహదారిపై శనివారం ఘన స్వాగతం పలికారు చంద్రబాబు కాన్వాయ్ పై పూల వర్షం కురిపించి చంద్రబాబుకు మద్దతుగా నినాదాలు చేశారు తెలుగుదేశం అధినేత పై ఇటీవల నమోదు చేసిన ఇన్నర్ రింగ్ రోడ్డు తో పాటు పలు కేసులలో హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో కోర్టు షరతులకు సంబంధించిన షూరిటీలను పత్రాలను గుంటూరులోని సిఐడి కార్యాలయానికి సమర్పించడానికి స్వయంగా విచ్చేసిన చంద్రబాబు నాయుడుకు పొన్నూరు మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ పెదకాకాని మండల నాయకులు కార్యకర్తలు జాతీయ రహదారిపై చంద్రబాబుకు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ పెరకాకాని శివాలయం మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలపాటి సత్యనారాయణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు షేక్ మోసిన్ కూసం బ్రహ్మారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు ధూళిపాళ్ల వెంకటేశ్వరరావు పెదకాకాని గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు గుంటూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ దర్శి వెంకటేశ్వరరావు మండల కార్యాలయ ఇన్చార్జి షేక్ అబ్దుల్ అజీజ్ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లికార్జునరావు గ్రామ పార్టీ కార్యదర్శి బోయపాటి రామ్మోహన్ జిల్లా ఎస్సీ నాయకులు ఆత్మకూరి వెంకటేశ్వర్లు శ్రీనివాస్ రెడ్డి పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కొలకలూరులో జగనన్న ట్యాబ్స్ పంపిణీ



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: ఏపీలో విద్యా వవస్థ అంతర్జాతీయంగా ప్రశంసలు పొందుతుందని వైసీపీ నాయకులు ప్రసాదం సురేష్ పేర్కొన్నారు. రూరల్ మండలం కొలకలూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పినపాటి అనిల్ కుమార్,వైసీపీ నాయకులు ప్రసాదం సురేష్ చేతుల మీదగా శనివారం జగనన్న ట్యాబ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసాదం మాట్లాడుతూ సురేష్ ఏపీలో విద్యా వ్యవస్థ అంతర్జాతీయ పరంగా ప్రశంసలు పొందుతుందన్నారు. పినపాటి అనిల్ కుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సంక్షేమ పథకాలతో ఆదరణ పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# ఈనెల 27న జరిగే చంద్రబాబు సభ సభ కు భూమి పూజ



పొన్నూరు మేజర్ న్యూస్ : ఈనెల 27 వ తేదిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రా కదలిరా కార్యక్రమములో భాగంగా పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం వద్ద గల దాణా ఫ్యాక్టరీ వెనుక అడుసుమల్లి వెంకటేశ్వరరావు ప్రాంగణంలో బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం భూమి పూజ కార్యక్రమం చేబ్రోలు మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబ డినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైలా వెంకటరామరాజు ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మి నారాయణ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వీరంకి రంగారావు, ఎక్స్ ఎంపీపీ షేక్ ఖాదర్ భాషా, మండల పార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఇనైతుల్లా, వడ్లమూడి ఎంపీటీసీ సురగాని గోవింద్, నారాకోడూరు, ఎంపీటీసీ నత్తల రమేష్, ఎక్స్ ఎస్ పి టి సి బండ్లమూడి జ్యోతి బాబు , నియోజకవర్గ రైతు సంఘ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు , జిల్లా రైతు సంఘ కార్యదర్శి వెంకట్రావు,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గైరబోయిన బసవ శివశంకర్ రావు , జిల్లా ఎస్సీ సెల్ కార్య నిర్వాణ కార్యదర్శి కూచిపూడి జాన్ సుందర్ సింగ్ ,నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వేజెండ్ల సుధాకర్ , నియోజకవర్గ రైతు సంఘ అధికార ప్రతినిధి కొసరాజు బసంత్ బాబు ,నియోజకవర్గ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్ అలీ , ప్రధాన కార్యదర్శి సయ్యద్ అహ్మద్ అలీ ,మండల బీసీ సెల్ అధ్యక్షులు ఉయ్యూరు నాగరాజు ,మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ సలాం, నియోజకవర్గ బీసీ సెల్ అధికార ప్రతినిధి తాటి శంకర్ , మండల కమిటీ కార్యనిర్వణ కార్యదర్శి మట్టుపల్లి శివయ్య , వడ్లమూడి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ షేక్ అహ్మద్ జానీ, సుద్ధపల్లి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గోసి వెంకటేశ్వరరావు , వేజెండ్ల గ్రామ పార్టీ ప్రెసిడెంట్ షేక్ ఖాసిం,తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో మన్నవ ఆధ్వర్యంలో 10 వేల మందికి చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 10 వేల మందికి తెదేపా పశ్చిమ నియోజకవర్గం నాయకుడు మన్నవ మోహనకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో. శనివారం చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. చంద్రబాబు స్ఫూర్తితో మన్నవ మోహనకృష్ణ మరో భారీ వితరణ అందజేశారు. తెదేపా హయాంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన పండుగ కానుకలు రద్దు చేసి వైకాపా పేదవాడి పొట్ట గొడుతోందన్నారు. ప్రభుత్వ తీరుపై టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ మండిపడ్డారు. పండగ పూట ప్రతి తెలుగింటి లోగిలి సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో ఆనాడు టీడీపీ ప్రభుత్వం చంద్రన్న కానుక పేరుతో సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ పర్వదినాలను పురస్కరించుకుని పండుగ కానుకలు అందించేదని, వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం పండుగ కానుకులు రద్దు చేసి పేదవాడి పొట్టగొట్టిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు స్ఫూర్తితో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ %శ్రీ%గతంలో అనేక పండుగలకు చంద్రన్న కానుకలు అందచేశారు. మన్నవ మోహన కృష్ణ ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా తన ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా గుంటూరునగరంలో సంక్రాంతి పండుగ కానుకులు అందించే కార్యక్రమ నిర్వహణకు సిద్ధమైయ్యారు. ఈ నేపథ్యంలో నగర పోలీసులు అనేక ఆంక్షలు విధిస్తూ ఈ కార్యక్రమ నిర్వహణకు అనుమతి నిరాకరించారు. ఇటీవల దసర పండుగ సందర్భంగా కూడా మన్నవ మోహనకృష్ణ చేపట్టిన దసరా చంద్రన్న కానుక పంపిణి కార్యక్రమాన్ని సైతం పోలీసులు పండుగ కిట్ల పంపిణీని అడ్డుకొని ఇదే విధంగా అనుమతి నిరాకరించారు. ఈసారి పేదవాడికి ఏలాగైన సంక్రాంతి కానుక అందించాలనే లక్ష్యంతో వున్న మన్నవ మోహన కృష్ణ పోలీసులు ఈ కార్యక్రమ నిర్వహణకు అనుమతి నిరాకరించటంతో, వినూత్నంగా మన్నవ మోహన కృష్ణ తానే ఇంటింటికి వెళ్లి చంద్రన్న సంక్రాంతి కానుకలు అందించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలు సందర్శించి సుమారు 10 వేల మందికి పండుగ కానుకను అందజేశారు. ఈ సంక్రాంతి కానుక కిట్‌లో వివిధ రకాల నిత్యావసర వస్తువులు పొందుపరిచామని మోహనకృష్ణ తెలిపారు. గత పదేళ్లుగా నియోజకవర్గంలోని పేదలకు అనేక సందర్భాల్లో పండుగ కానుకలతో పాటు పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు తన మన్నవ మోహనకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ "చంద్రబాబు నాయుడు గారి పేరు మీద ఈ కార్యక్రమం ఉండటం, అలాగే ఇంత మంచి కార్యక్రమాన్ని గతంలో చంద్రబాబు నాయుడు గారు ప్రారంభిస్తే



తరువాత కాలంలో జగన్ మోహన్ రెడ్డి గారు ఈ కార్యక్రమాన్ని రద్దు చేశారు. ఈ సంక్రాంతి చంద్రన్న కానుక కార్యక్రమం నిర్వహిస్తే ప్రజలకు చంద్రబాబు గారు చేసిన మంచి మరోసారి గుర్తొస్తుంది, అలాగే జగన్ చేసిన ద్రోహం గుర్తు వస్తుంది అని కుటిల బుద్ధితో, కుంటి సాకులతో పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అనుమతి నిరాకరించారు, వాళ్ళు ఈ కార్యక్రమం నిర్వహించటానికి మాకు అనుమతి ఇవ్వకపోవటంతో మేమే ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి ఈ కానుకలు అందచేశాము అని మోహన కృష్ణ తెలిపారు. పేదలు పండుగ జరుపుకునేందుకు అందించే కానుకలు రద్దు చేసిన జగన్... పేదల పెన్నిధి ఎలా అవుతారు? అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో పేదలు పండుగలకు దూరమయ్యే పరిస్థితి కల్పించారని, నిత్యావసరల ధరలతో పాటు... విపరీతమైన పన్నుల బాదుడుతో సామాన్యులు సైతం గగ్గోలు పెడుతున్నారని కాబట్టే తనవంతుగా సామాజిక బాధ్యతతో నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కానుకలు అందజేస్తున్నామని తెలిపారు. జగన్ చెబుతున్న నవరత్నాలు నవమోసాలయ్యాయని, రవ్వంత సంక్షేమం చేసి కొండంత ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. టీడీపీ హయాంలో అమలు చేసిన అన్న క్యాంటీన్లు, నిరుదోగభృతి, రైతు రుణమాఫీ లాంటి 118కి పైగా సంక్షేమ పథకాల్ని జగన్ రెడ్డి రద్దు చేసి పేదలకు ద్రోహం చేశారని మన్నవ మోహన కృష్ణ ధ్వజమెత్తారు.

# స్థానిక రాజకీయాలపై వేమారెడ్డితో చర్చించిన విజయసాయిరెడ్డి



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి బైపాస్ రోడ్డు వద్ద ఎంటిఎంసి వైఎస్ఆర్సిపీ నగర కార్యాలయాన్ని శనివారం ఉదయం వైఎస్ఆర్సిపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి సందర్శించారు. మంగళగిరి తాడేపల్లి నగర పార్టీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డితో స్థానిక రాజకీయ అంశాలపై సుమారు 40 నిమిషాలు చర్చించారు. ఈ సందర్భంగా దుగ్గిరాలకు చెందిన పలువురు వైఎస్ఆర్సిపీ ముఖ్య నాయకులు ఆయన్ని కలిశారు. మండలంలో పార్టీ పరిస్థితిని ఆయన వారిని అడిగి తెలుసుకున్నారు. సార్వత్రిక ఎన్నికలలో పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. మండలంలో నిలిచిపోయిన వివిధ అభివృద్ధి పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని నాయకులు విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన అభివృద్ధి పనులు పూర్తి చేయటానికి తమ వంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. దుగ్గిరాల మండల వైఎస్ఆర్సిపి నాయకులు దానబోయిన వెంకటేశ్వరరావు(డీవీఆర్), షేక్ బాషా, రజినీకాంత్, పిల్లి రాఘవులు, జమ్ముల లోకేష్, సర్పంచులు గంగాధరరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డిని నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

# మేరీమాత మహోత్సవంలో పాల్గొన్న నారా లోకేష్



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి తాడేపల్లి నగరపాలసంస్థ పరిధిలోని కుంచనపల్లి ఆర్ సిఎం అధ్వర్యంలో నిర్వహించిన మేరీమాత మహోత్సవాల్లో యువనేత నారా లోకేష్ పాల్గొన్నారు. శనివారం సాయంత్రం కుంచనపల్లి గ్రామానికి వెళ్లిన లోకేష్ కు మతపెద్దలు సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం ప్రార్ధనల్లో పాల్గొన్న లోకేష్ కు చర్చి ఫాదర్ ఆశీర్వచనం అందించారు. తర్వాత ఉండవల్లిలో ప్రముఖ బిసి నేత వల్లభాపురం నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రజకులు ఎదుర్కొంటున్న పలు వృత్తిపరమైన సమస్యలను నాగేశ్వరరావు యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు. లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా తాను చేపట్టిన యువగళం పాదయాత్రలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిగా అధ్యయనం చేశానని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వం రజకులతోపాటు ఇతర చేతివృత్తుల వారికోసం ఆదరణ పథకం ద్వారా 90శాతం సబ్సిడీతో పనిముట్లు అందించిందని గుర్తుచేశారు. ఇందుకోసం రూ.964 కోట్లు వెచ్చించామని చెప్పారు. ప్రభుత్వం మారే సమయంలో కొనుగోలుచేసిన పనిముట్లను ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం లబ్ధిదారులకు అందించకుండా పాడుబెట్టిందని చెప్పారు. టిడిపి-జనసేన ఆధ్వర్యంలో రాబోయే ప్రజాప్రభుత్వం రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తుందని తెలిపారు. రజక వృత్తిపనిపై ఆధారపడిన వారి కోసం అత్యాధునిక సమీకృత దోబీఘాట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. మంగళగిరి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే ప్రణాళికలు తమవద్ద ఉన్నాయని, ఇందుకు మీవంతు సహాయ,సహకారాలు అందించాల్సిందిగా లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# సంక్రాంతి కానుక ఏది జగన్ రెడ్డి

**మొహమ్మద్ నసీర్**



గుంటూరు, మేజర్ న్యూస్ : బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం 56వ డివిజన్ నెహ్రూ నగర్ 2,3 లైన్లలో ఇంటింటికి తిరుగుతు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాలను వివరిస్తున్న గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ గారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి పేద మధ్యతరగతి ప్రజలు పండుగలు కూడా సంతోషంగా చేసుకోలేని స్థితిలోకి వచ్చారని రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా నిత్యవసర సరుకుల ధరలు, పెట్రోల్ డీజిల్, కరెంట్ బిల్లులు, ఆర్టీసీ చార్జీలో పెరుగుదల తో ప్రజలు ఇబ్బందులతో వచ్చే సంపాదనలో పన్నుల రూపంలో జగన్ రెడ్డి లాక్కునే విధంగా బాదుడు బాదుతున్నాడని గతంలో చంద్రబాబు నాయుడు గారి అధికారంలో ఉన్నప్పుడు ఏ పండుగ వచ్చినా పేద మధ్యతరగతి వారు పండుగను జరుపుకునే విధంగా వారి ఇంట్లోకి సరిపడా సరుకులను అందజేసేవారాని కానీ జగన్ రెడ్డి వచ్చాక వాటన్నిటిని నిలిపేసి వారిని పండుగగా చేసుకోకుండా దూరం చేశారని పెరిగిన ధరలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ధరల నియంత్రణ చేస్తామని తెలియజేశారు ఈకార్యక్రమం టీడీపీ లో నాయకులు కాలం ముకుంద రావు, గుడిపల్లి వాణి, నవీన్,బత్తిన శంకర్, యర్రగొపు నాగేశ్వరావు, పాటిబండ్ల బలరాం,యద్దాల రమేష్, శేషయ్య, ట్. రామకృష్ణ, గొడుగు శంకర్, అరవపల్లి శ్రీనివాస్, సావిత్రి, లోకేశ్వరి, కుమారి, సముద్రాల గణేష్, శేఖర్, రావణ్, మల్లికా, సుఫియా తదితరులు పాల్గొన్నారు


VSN LABORATORIES (P)LTD
జగ్గయ్యపేట మండలం,కృష్ణాజిల్లా
సూర్య దినపత్రిక పాఠకులకు,పాత్రికేయులకు
జగ్గయ్యపేట పట్టణ ప్రజలకు
నూతన సంవత్సర, ముక్కోటి ఏకాదశి
మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో
2024


SHAASTRA LIFE SCINCES (P)LTD
జగ్గయ్యపేట మండలం,కృష్ణాజిల్లా
సూర్య దినపత్రిక పాఠకులకు,పాత్రికేయులకు
జగ్గయ్యపేట పట్టణ ప్రజలకు
నూతన సంవత్సర, ముక్కోటి ఏకాదశి
మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో
2024


సంక్రాంతి
శుభాకాంక్షలు
కేసర అక్కిరెడ్డి A.E.
General Secretary : AP Electricity Disabled Employees Association
D4 / APCPDCL, గుంటూరు.
Cell : 9440812288


సంక్రాంతి
శుభాకాంక్షలు
జనసేన నాయకులకు
అభిమానులకు, కార్యకర్తలకు
సంక్రాంతి శుభాకాంక్షలు.
శ్రీ సూదా పిచ్చయ్య గారు
జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు
చల్లావారిపాలెం, గుంటూరు మండలం


2024
సూర్య
సూర్య దినపత్రిక - ఉమ్మడి కృష్ణా జిల్లా & జగ్గయ్యపేట ప్రజలకు
కెడిసిసి బ్యాంక్ ఉద్యోగులకు,కస్టమర్లకు,రైతు సోదరలకు
నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో
Happy New Year
తన్నీరు నాగేశ్వరరావు,
కెడిసిసి బ్యాంక్ చైర్మన్


జగ్గయ్యపేట నియోజక వర్గ ప్రజలకు
2024
శుభాకాంక్షలు
శ్రీరాం సుబ్బారావు
మాజీ మున్సిపల్ చైర్మన్ - జగ్గయ్యపేట


సూర్య ప్రగతి పథంలో జగ్గయ్యపేట పురపాలక సంఘం
2024
2024
మీరందరి సహకారంతో రానున్న కాలంలో మరింత అభివృద్ధి కి కృషి చేస్తా...
నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు / రంగాపురం రాఘవేంద్ర, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్


సూర్య దినపత్రిక మరియు జగ్గయ్యపేట నియోజక వర్గ ప్రజలకు
నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో
Happy
Makar
Sankranti
శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

# సంక్రాంతి సంబరాలు తెచ్చిన నగర పాలక సంస్థ - మంత్రి విడుదల రజిని



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సంక్రాంతి పండుగ క్రాంతిని గుంటూరు నగరానికి నగర పాలక సంస్థ సంక్రాంతి సంబరాల ద్వారా తెచ్చిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. శనివారం యన్.టి.ఆర్ స్టేడియం లో గుంటూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో జరగనున్న సంక్రాంతి సంబరాల బ్రోచర్ ను మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు, ఎంఎల్యేలు మద్దాలి గిరిధర్, మహ్మద్ ముస్తఫా, అధికారులు, ప్రతినిధులతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. నగర మేయర్ అధ్యక్షతన జరిగిన బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, సంక్రాంతి అంటేనే తెలుగు ప్రజలకు అత్యంత ముఖ్యమైన పండుగ అని, సంక్రాంతికి గ్రామీణ ప్రాంతాలలో జరిగే పండుగ శోభను నగర పాలక సంస్థ గుంటూరు నగర ప్రజలకు చేరువ చేసిందన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతి రైతు తన పంట చేతికి వచ్చిన సందర్భంగా ఆనందంగా జరుపుకొనే పండుగ సంక్రాంతి అని అటువంటి పండుగ గుంటూరు నగరంలో జరుగుతుందని, నగర ప్రజలు సంక్రాంతి సంబరాల్లో కుటుంబ సమేతంగా పాల్గొని ఆస్వాదిస్తారని కోరుకుంటున్నామన్నారు. మేయర్ మాట్లాడుతూ, గత ఏడాది సంక్రాంతి సంబరాలను అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకున్నామని, ఈ ఏడాది కూడా అన్ని వయస్సుల వారిని అలరించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. జిఎంసి నుండి కులమతాలకు అతీతంగా పవిత్ర రంజాన్, బక్రీద్ లకు మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక చర్యలు, సెమి క్రిస్మస్ ఐక్యంగా జరుపుతున్నామని, అలాగే సంక్రాంతి సంబరాలు కూడా ఉత్సాహపూరితంగా సాంప్రదాయ క్రీడలు కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రతి రోజు పండుగ వాతావరణం ఉంటుందన్నారు. ఎంఎల్ఏ మద్దాలి గిరిధర్ మాట్లాడుతూ, తెలుగువారి ప్రధాన పండగ సంక్రాంతి అని, అటువంటి పండగ సంబరాలను నగరపాలక సంస్థ గుంటూరు నగరంలో చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు అవసరాలకు అనుగుణంగా జిఎంసి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందని దీని ఫలితంగానె గత ఏడాదిలో స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ లో ర్యాంక్, ప్రస్తుతం స్వచ్ఛ సర్వేక్షణ్ లో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంక్ సాధించిందని తెలిపారు. ఎంఎల్ఏ ముస్తఫా మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే సందడి వాతావరణంతో కూడి కుటుంబ సభ్యులు, మిత్రులు కలిసే పండుగ అని, అటువంటి పండగను జిఎంసి చేపట్టడం అభినందనీయమని తెలిపారు. పండగలను పట్టణ వాతావరణంలో ప్రజలు మరిచిపోతున్నారని ఇటువంటి తరుణంలో జిఎంసి సంక్రాంతి సంబరాలు చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. సంక్రాంతి సంబరాలు ఆదివారం భోగి సందర్భంగా ఉదయం 7గంటల నుండి సాంప్రదాయక సన్నాయి వాయిద్యాల స్వాగతం, భోగి మంటలు గంగిరెద్దుల విన్యాసాలు, చిన్నపిల్లలకు బోగి పళ్ళు పోయుట సాయంత్రం 6 గంటల నుండి జబర్దస్త్ ఇమ్మాన్యుయెల్ చే ఆనందో బ్రహ్మ కామెడీ, వెంకి మంకీ టాకింగ్ డాల్, జబర్దస్త్ ఆనంద్ చే మిమిక్రి, డాన్స్ క్రి, హాస్యవల్లరి, జబర్దస్త్ శాంతి స్వరూప్ ఆట పాట కామెడీ టానిక్, జబర్దస్త్ కిరణ్, వెరైటీ డ్రెస్సింగ్ డాన్స్, హేలోమేన్ షో మరియు టు హెడ్స్ డాన్స్, ప్రముఖ మెజీషియన్ శ్యాం దోవ్ యాక్ట్ మ్యాజికల్ షో జరుగుతాయని, సోమవారం సాయంత్రం 6 గంటల నుండి సినీ గాయని దామిని, మెలోడీ స్టార్ శ్రీకృష్ణ, ఆర్ ఆర్ ఆర్ ఫేం హారిక నారాయణ్, ఉమా నేహా, రవి జాకీ, డి టి యస్ ఆనంద్ లచే స్టార్ మ్యూజికల్ మస్తి డాన్స్ హంగామా జరుగుతాయని నగర ప్రజలు సంబరాలలో పాల్గొనాలని కోరారు. సదరు కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు, గుంటూరు తూర్పు నియోజకవర్గ వైఎస్సార్సీపి సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్.ఈ. సుందర రామి రెడ్డి, డి.ఈ.ఈ. మహ్మద్ రఫిక్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రూ.13 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలున్నా పరిశ్రమలేవి?



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకురావడం అంత ఈజీ కాదని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. గుత్తేదారు మెడపై కత్తిపెట్టి బెదిరించినంత సులువు కాదన్నారు. “గతేడాది గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్ సందర్భంగా.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం ఉందని జగన్ గొప్పలు చెప్పారు. రూ.13.12 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్ ప్రకటించారు. మంత్రిగారు చెప్పి ఏడాది అవుతున్నా.. రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. జె ట్యాక్స్ బాధపడలేక జాకీ, లులు సంస్థలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. జాకీ పరిశ్రమను అనంతపురం నుంచి ఎమ్మెల్యే తోపుదుర్తి తరిమేశారు. గుత్తేదారు వద్ద పనిచేసే 11 మందిని నిర్బంధించారు. ఈ విషయం తెలిసి మిగతా పారిశ్రామికవేత్తలు కూడా ముఖం చాటేశారు. కూలీల నిర్బంధంపై కలెక్టర్, ఎస్పీకి పశ్చిమ బెంగాల్ ఎంపీ లేఖ రాశారు. ఇలాంటి నేతలున్న చోట పెట్టుబడి పెట్టేందుకు ఎవరు ధైర్యం చేస్తారు? అని లోకేశ్ ప్రశ్నించారు.

# టీడీపీతో బీజేపీ పొత్తు - ఢిల్లీ తాజా సంకేతాలు?



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఏపీలో పొత్తుల రాజకీయంలో కొత్త ట్విస్ట్. ఇప్పటికే పొత్తు ఖాయం చేసుకున్న టీడీపీ, జనసేన తమతో బీజేపీ కలిసి వస్తుందని అంచనా వేస్తున్నాయి. ఇటు కాంగ్రెస్ ఏపీలో యాక్టివ్ అవుతున్న వేళ బీజేపీ ఎన్నికల పొత్తుల పై కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఏపీలోని బీజేపీ నేతల నుంచి అభిప్రాయ సేకరణ చేసింది. ఈ నెలలోనే పొత్తు పైన బీజేపీ నుంచి సానుకూల నిర్ణయం వస్తుందని భావిస్తున్న వేళ...ఢిల్లీ నుంచి అందుతున్న సంకేతాలు భిన్నంగా ఉన్నాయి.

పొత్తుల లెక్కలు : ఏపీలో 2014లో బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పోటీ చేసాయి. 2019 ఎన్నికల ముందు టీడీపీ ఎన్డీఏ నుంచి బయటకు వచ్చింది. ఇప్పుడు ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న జనసేన ఏపీలో టీడీపీతో జత కట్టింది. బీజేపీ తమ రెండు పార్టీలతో కలిసి రావాలని జనసేనాని పలు సందర్భాల్లో అభ్యర్థించారు. బీజేపీ ఏపీలో నేతల అభిప్రాయ సేకరణ చేసినా..ఇప్పటి వరకు పొత్తు పైన తమ వైఖరి ఏంటో స్పష్టత ఇవ్వలేదు. ఈ నెల 22 న అయోధ్యలో రామ మందిరం ప్రారంభం తరువాత రాజకీయంగా బీజేపీ నిర్ణయాలు తీసుకుంటుందని చెబుతున్నారు. అందులో భాగంగా ఏపీలో పొత్తుల పైన క్లారిటీ వస్తుందని భావిస్తున్నారు. సీట్ల ఖరారు అంశంలోనూ బీజేపీ నిర్ణయం కోసం టీడీపీ, జనసేన వేచి చూస్తున్నాయి.

బీజేపీ కొత్త వ్యూహాలు : అయితే, తెలంగాణ ఎన్నికల్లో ఒంటరిగా వెళ్లటం ద్వారా సీట్లు, ఓట్లు పెరిగిన అంశాన్ని పార్టీ నేతలు కొందరు గుర్తు చేస్తున్నారు. ఏపీలో పొత్తుల కారణంగానే ఇప్పటి వరకు పార్టీ ఎదుగుదల లేకుండా పోయిందనే అభిప్రాయం సీనియర్లు పార్టీ అధినాయకత్వం వద్ద ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఏపీ నేతల నుంచి సేకరించిన అభిప్రాయాల పైన బీజేపీ పార్లమెంటరీ కమిటీ చర్చించి ప్రధాని మోదీకి నివేదిక ఇవ్వనుంది. ప్రధాని మోదీ ఏపీలో పొత్తుల పైన తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఇదే సమయంలో ఏపీలో బీజేపీ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. 25 లోక్ సభ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల ఆశావాహుల సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. వీరికి ఏ మేర ప్రజా మద్దతు ఉందనే అంశం పైన సర్వే చేయిస్తున్నట్లు సమాచారం

పొత్తు ఉండేనా : దీని ద్వారా బీజేపీ ఇటు పొత్తు అంశం పెడింగ్ లో ఉంచుతూనే..అటు సొంతంగా పోటీ చేయటం పైనా ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఒంటరిగా పోటీ చేయటం ద్వారా ఎలాంటి ప్రభావం ఉంటుంది.. పొత్తుతో వెళ్తే కలిగే ప్రయోజనం పైన కసరత్తు చేస్తున్నట్లు కనిపిస్తోంది. బీజేపీ పొత్తు పైనా టీడీపీలోనూ భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. బీజేపీతో వెళ్లటం ద్వారా కొన్ని వర్గాల ఓటింగ్ దూరం అవుతుందనే ఆందోళన కొందరు నేతలు వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ మద్దతు లేకపోతే ఎలక్షనీరింగ్ లో వైసీపీని ఎదుర్కోవటం కష్టమేనే వాదన మరి కొందరిది. దీంతో, బీజేపీ అధినాయకత్వం తుది నిర్ణయం ఎలా ఉంటుంది.. పొత్తు ఖరారైతే ఎలాంటి ఫలితం ఉంటుందనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది.

# చంద్రబాబుకు ఘన స్వాగతం



గుంటూరు, మేజర్ న్యూస్ : శనివారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.గుంటూరు లో సి ఐ డి కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నాని). తొలుత భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భముగా అక్కడికి చేరుకున్న చంద్రబాబుకు కోవెలమూడి రవీంద్ర పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సత్కరించారు.

# చంద్రబాబు-పవన్ కీలక భేటీ..సీట్ల సర్దుబాటుపై స్పష్టత వచ్చే అవకాశం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : తెలుగుదేశం అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. సంక్రాంతి సందర్భంగా పవన్‌ను ఉండవల్లిలోని నివాసానికి చంద్రబాబు ఆహ్వానించారు. తెదేపా-జనసేన సీట్ల సర్దుబాటు, ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పన తదితర అంశాలపై ఇరువురు ఓ స్పష్టతకు రానున్నట్లు సమాచారం. తెదేపా, జనసేనలో వైకాపా నేతల చేరికలు, వారికి సీట్ల కేటాయింపుపైనా చర్చించనున్నట్లు తెలుస్తోంది. నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్ ఈ భేటీలో పాల్గొన్నారు. ఆదివారం మందడంలో నిర్వహించే సంక్రాంతి భోగి మంటల కార్యక్రమంలో ఇద్దరు నేతలు కలిసి పాల్గొననున్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక జీవోల ప్రతులను ఆ మంటల్లో వేయనున్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్



తెనాలి(క్రైమ్,మేజర్ న్యూస్: రూరల్ మండలం తేలప్రోలు శివారు పరిధి డంపింగ్ యాడ్ వద్ద పేకాట ఆడుతున్న శిబిరంపై తాలూకా పోలీసులు శనివారం దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి రూ. 1750 నగదు,మూడు ద్విచక్రవాహనాలు,సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.వీరిపై కేసు నమోదు చేసినట్లు తాలూకా ఎస్ఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు తెలిపారు.




## మంచి స్నేహితులను ఏర్పాటు చేసుకోవడం మన చేతుల్లోనే ఉంది..

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులను, బంధువులను ఏర్పాటు చేసుకునే అవకాశం మన చేతుల్లో లేదు గాని మంచి స్నేహితులను, స్నేహబంధాన్ని ఏర్పాటు చేసుకునే అవకాశం మన చేతుల్లోనే ఉంది అని ఇండియా విలేజ్ మినిస్టర్స్ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. చల్లపల్లి కి చెందిన ఎస్ఆర్వైఎస్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి 1985-1986 బ్యాచ్ పూర్వపు విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కలయికను చల్లపల్లి మండలంలోని పురిటిగడ్డ ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. తమకు పదో తరగతిలో పాఠాలు బోధించిన గురువులైన ప్రభాకర్ రావు, జవహర్, విజయలక్ష్మి ఉపాధ్యాయులను పూలదండలు శాలువాలు, పాదాభివందనాలతో ఘనంగా సత్కరించుకున్నారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకున్న మిత్రులు ఆనందంతో ఒకరినొకరు పలకరించుకున్నారు. తాము ప్రస్తుతము ఉద్యోగములను, వృత్తులను తెలియజేస్తూ పరిచయ వేదికను ఏర్పాటు చేసుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన స్నేహితులు 85 మందికి పైగా ఈ కార్యక్రమానికి హాజరైనారు. పూర్వ విద్యార్థుల కుటుంబాల్లోని చిన్నారుల విద్యాభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని, సద్వినియోగం చేసుకోవాలని ఐవీఎం డైరెక్టర్ సురేష్ మిత్రులకు సూచించారు. కార్యక్రమం ఏర్పాటుకు సహకరించిన ఐవీఎం డైరెక్టర్ డాక్టర్ సురేష్ రోజా దంపతులతో కేక్ కట్ చేయించారు. పూర్వపు విద్యార్థులైన తుటారం ప్రసాద్, పట్నాల రాజేశ్వరరావు, పిట్టు రాంబాబు, కొల్లిపర బుచ్చిబాబులు తమ మిత్ర బృందాన్ని ఒక గ్రూపుగా ఏర్పాటు చేసుకుని విశేష కృషి చేసిన పూర్వ విద్యార్థుల బృందాన్ని పలువురు అభినందించారు.

## కోడి పందాలు, పేకాట నిర్వహిస్తే చర్యలు తప్పవు

**గుడివాడ గ్రామీణ సీఐ కే ఏసుబాబు హెచ్చరిక.**



**గుడివాడ, మేజర్ న్యూస్:** సంక్రాంతి సాంప్రదాయాల ముసుగులో కోడిపందాలు, పేకాట వంటి జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని గుడివాడ గ్రామీణ సీఐ కే.ఏసుబాబు హెచ్చరించారు. కృష్ణాజిల్లా ఎస్పీ జాషువా ఆదేశాలతో గుడివాడ డీఎస్పీ పి.శ్రీకాంత్ సారధ్యంలో రాబోయే సంక్రాంతి పండగను పురస్కరించుకొని కోడిపందాలు, పేకాట వంటి జూద క్రీడలు నిర్వహించకుండా రూరల్ సర్కిల్ పరిధి గ్రామాల్లో తగిన జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. పోలీసు హెచ్చరికలు దిక్కరించి ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. గతంలో జూద క్రీడలు ఆడి కేసులు నమోదైన జూదరులను స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ చేయడంతో పాటు, ముందస్తుగా బైండోవర్ కేసులు పెట్టినట్టు చెప్పారు. అలాగే పోలీసు స్టేషన్ల పరిధిలో ఉన్న సస్పెక్ట్స్, రౌడీలకు కూడా కౌన్సిలింగ్ చేసామన్నారు. తమ పరిసర ప్రాంతాల్లో కోడిపందాల, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారం అందజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని సీఐ ఏసుబాబు పేర్కొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు త్వరలో పరిష్కారం




**గన్నవరం (ఉంగుటూరు), జనవరి 13, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, ఉంగుటూరు గ్రామంలో అంగన్వాడి కార్యకర్తలు, వర్కర్లు అందరు కలిసి 33 వ రోజు అయిన వారి సమస్యలు, డిమాండ్లు పరిష్కారం కొరకు నిరవధిక సమ్మె ధర్నా చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు ఎంపీడీవో జి ఎస్ వి శేషగిరిరావు పాల్గొని అంగన్వాడి కార్యకర్తల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం త్వరలో పరిష్కరించుటకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారని, వారి డిమాండ్లను పరిగణలో తీసుకొని అన్ని విధాల వారికి మేలు చేయుటకు ఉపయోగకరంగా చేయుచున్నారని, ఎస్మా చట్టం ప్రయోగించకుండా మీ యొక్క విధులకు హాజరు కావాల్సిందిగా తెలియజేసి ఉన్నారు. చిన్నపిల్లలు, బాలింతలు, గర్భిణీలు ఇబ్బందులు పడకుండా మానవత దృష్టితో ఆలోచించి ఆందోళనలు, ధర్నా విరమించవలసిందిగా తెలిపారు.

# మంచి పెంచుకోవడమే ఈ భోగి మంటల అంతరార్థం



గన్నవరం, జనవరి 13, మేజర్ న్యూస్. తెలుగు ప్రజలు జరుపుకునే అతి పెద్ద పండుగల్లో మకర సంక్రాంతి. సూర్య దేవుడు ధనస్సు రాశి నుంచి మకరంలోకి ప్రవేశించే సమయాన్ని మకర సంక్రాంతి అంటారు. ఈ పండుగకు ఒకరోజు ముందు 'భోగి' పండుగను జరుపుకుంటారు. దక్షిణ యానానికి భోగిని చివరి రోజుగా పరిగణిస్తారు. అందుకే దక్షిణాయానంలో పడిన కష్టాలు, సమస్యలన్నీ భోగి మంటల రూపంలో అగ్ని దేవుడికి సమర్పించి రాబోయే ఉత్తరాయణ కాలంలో సుఖసంతోషాలను ప్రసాదించాలనే పరమార్థమే భోగి పండుగ విశిష్టత అని పండితులు చెబుతారు. అందుకే ఈ పవిత్రమైన రోజున తెల్లవారుజామునే నిద్ర లేచి భోగి మంటలు వేస్తారు. ఇదే రోజున సాయంకాలం సమయంలో చిన్నారులపై భోగి పళ్లను పోస్తారు. భోగి రోజు సాయంకాలం సమయంలో బొమ్మలకొలువును కూడా జరుపుతారు. హిందూ మత విశ్వాసాల ప్రకారం, ప్రధాన పండుగలకు ముందు వచ్చే రోజులన్నీ భోగి కిందే భావిస్తారు. మహాశివరాత్రి ముందు శివ భోగి, నరక చతర్దశి అయితే దీపావళి భోగి, మహర్నవమి దసరా భోగి. అంటే పండుగకు ముందు వచ్చే కాలాన్ని భోగిగా పిలుస్తారు. ఇదిలా ఉండగా.. సరిగ్గా భోగి రోజు మంటలెందుకు వేస్తారు.. భోగి రోజున చిన్నారుల నెత్తిన పళ్లను ఎందుకు పోస్తారు.. దీని వెనుక ఉన్న కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...పురాణాల ప్రకారం, శ్రీ మహా విష్ణువుకు భోగి పండుగ అంటే ఎంతో ఇష్టం. గోదా దేవి ధనుర్మాసంలో నెలరోజుల పాటు చేసిన వ్రతానికి మెచ్చి స్వయంగా రంగనాథుడై దివి నుంచి భువికి దిగొచ్చాడట. అందుకే భోగి రోజు తెల్లవారుజామునే నిద్ర లేచి, ఇంటి ముందు కల్లాపి చల్లి, రంగు రంగుల ముగ్గులు వేసి, వాటి మధ్యలో గొబ్బెమ్మలు పెడతారు. శాస్త్రీయ కారణాల ప్రకారం, సూర్యుడు దక్షిణయానం కాలంలో భూమికి దూరంగా ఉండటంతో ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరుగుతుంది. ఈ చల్లని వాతావరణాన్ని తట్టుకునేందుకు, చలి బాధలను తప్పించుకునేందుకు, దక్షిణాయానంలో తాము పడిన కష్టాలు, బాధలను తట్టుకున్నందుకు.. ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాలను కోరుకుంటూ భోగి మంటలను వేస్తారు. ఈ భోగి మంటల్లో ఆవు పేడతో చేసిన పిడకలు, ఇంట్లోని పాత బట్టలు, పాత చెక్క, పాత వస్తువులను వేస్తారు. మనలోని చెడును తగులబెట్టి, మంచిపెంచుకోవడమే ఈ భోగి మంటల అంతరార్థం. భుగ్ అనే సంస్కృత పదం నుంచి భోగి అనే పదం వచ్చిందని చరిత్ర ద్వారా తెలుస్తోంది. భోగం అంటే సుఖం. పురాణాల ప్రకారం, శ్రీ రంగనాథ స్వామిలో గోదా దేవి లీనమై భోగాన్ని పొందిందని.. దానికి సంకేతంగానే భోగి పండుగ ఆచరణలో వచ్చినట్లు పెద్దలు చెబుతారు. మరో కథనం మేరకు.. శ్రీ మహా విష్ణువు వామనుడి అవతారంలో వచ్చి బలి చక్రవర్తిని పాతాళంలోకి తొక్కింది కూడా భోగి రోజునే. ఇంకోవైపు ఇంద్రుడి పొగరును అణచివేస్తూ గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమైన రోజు కూడా భోగి రోజే అని పెద్దలు చెబుతారు. అంతేకాదు రైతుల కోసం ఈశ్వరుడు నందిని భూమికి పంపిన పవిత్రమైన రోజునే భోగి రోజు అని.. ఇన్ని విశేషాలున్న ఈ రోజును భోగి పండుగగా జరుపుకుంటారు. ఈ భోగి మంటల్లో పిడకలతో పాటు రావి, మామిడి, మేడి, ఔషధ చెట్ల కలప, ఆవు నెయ్యి వేస్తారు. ఆవు నెయ్యి, ఆవు పిడకలను మంటల్లో వేయడం వల్ల శక్తివంతమైన గాలి విడుదలవుతుంది. అందుకే భోగి మంటలను ప్రతి పల్లెటూళ్లో విధిగా వేస్తారు. అంతేకాదు ఊళ్లో ఉండే వారందరినీ కులాలకతీతంగా అందరినీ ఒకే చోట చేర్చి, ఐక్యమత్యం పెంచడంలో కూడా భోగి పండుగ ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు అగ్నిదేవుడిని ఆరాధిస్తూ.. వాయుదేవునికి గౌరవం ఇచ్చినట్టు భావిస్తారు.

# వీడియోలు తయారు చేయడం, ప్రదర్శించడం దుర్మార్గపు చర్య



**నందిగామ, జనవరి 13, మేజర్ న్యూస్:**ఒక మాజీ శాసనసభ్యురాలిని, దళిత మహిళని అయిన నా పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన షేక్ కరీముల్లా అలియాస్ (దుబాయ్ కరిముల్లా) వారి అనుచరులు కలిసి అత్యంత అవమానకరమైన రీతిలో వీడియోలు తయారు చేయడం, వాటిని పబ్లిక్ మీటింగ్ లో ప్రదర్శించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్ష మహిళా నాయకురాలిపై రాజకీయంగా పోరాడటం చేతకాక స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మొండితోక సోదరులు ఇలాంటి చౌకబారు దాడులను ప్రోత్సహించడం, వారి తప్పుడు పనులకు సహకరించడం సభ్య సమాజం తలదించుకునే విషయం అన్నారు. శుక్రవారం నందిగామ పట్టణంలో జరిగిన జగనన్న వాక్ వే బహిరంగ సభలో మీమ్స్ (వీడియోలు) ప్రదర్శిస్తూ కించపరచడంపై స్థానిక తెదేపా నేతల తో కలిసి సీఎం రోడ్ పోలీస్ స్టేషన్‌లో శనివారం నాడు దుబాయ్ కరీముల్లా పై, వారికి సహకరించిన వారిపై కేసు నమోదు చేయాలని సౌమ్య ఫిర్యాదు చేశారు. విమర్శలు విషయానికే పరిమితం అవ్వాలి కానీ వ్యక్తిగతంగా దాడి చేయడం అధికార పార్టీ వారి చేతకానితనాన్ని మాత్రమే తెలియజేస్తుంది.

ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ సోదరుల ప్రోద్బలంతో, అండతో దుబాయ్ కరిముల్లా ఇటువంటి రాజకీయ విష సంస్కృతి తెర లేపాడు. దీనికి నీ దగ్గర సమాధానం ఉందా దుబాయ్ కరిముల్లా అని ప్రశ్నించారు. నేను కంప్లైంట్ ఇస్తున్నాను అవుట్ రేజ్ మోడేస్టీ ఆఫ్ ఉమెన్ ఇన్ పబ్లిక్ అతనిపై తప్పకుండా కేసు నమోదు చేయాలి. ప్రజా సమస్యలన్నీ పక్కనపెట్టి రోడ్ల విస్తరణ పేరుతో తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా జాతీయ నాయకుల విగ్రహాలు, కన్న తండ్రి తంగిరాల ప్రభాకర్ రావు విగ్రహంతో సహా తొలగించి మున్సిపల్ ఆఫీసు టాయిలెట్ల దగ్గర అడ్డంగా పడేసిన పరిస్థితుల్లో వ్యక్తపరిచిన బాధ పై వ్యంగ్యంగా విడియోలు (మీమ్సు) తయారు చేయించి వాటిని పబ్లిక్ మీటింగ్ లో ప్రదర్శించడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ విషయంపై వీడియోలు తయారు చేయించి ప్రదర్శించిన వారిని, అందుకు సహకరించిన వారిపైనా పోలీసు వారు తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేకుంటే ఈ విషయంపై ప్రత్యక్ష పోరాటానికి దిగవలసి వస్తుందని హెచ్చరిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలోనా తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య కరసేవలకు సన్మానం



**నందిగామ, జనవరి 13, మేజర్ న్యూస్:**అయోధ్య కర సేవకు వెళ్లినటువంటి నందిగామ ప్రాంత వాసులు 52 మంది వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మాకు ఏమి జరిగినా పర్వాలేదు మేము అయోధ్యకర సేవలో పాల్గొంటామని వెళ్లడం జరిగింది. కొన్ని లక్షలమంది ఈ పోరాటంలో పాల్గొన్నారు 477 సంవత్సరాలుగా భారతదేశ వ్యాప్తంగా ఎంతోమంది అయోధ్య గుడి కట్టడం కోసం ఎదురుచూసి చాలామంది వారి ప్రాణాలు కోల్పోయారు. నందిగామ నుండి 1989. లో వెళ్లిన వారిలో. కందుకూరి కోటేశ్వరరావు దంపతులు. బండారు కేదార్నాథ్ శర్మ. కొమరగిరి వాచస్పతి. బూర వెంకటేశ్వరరావు. బాధర్ల ఆంజనేయులు. గార్లను నందిగామ శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానంలో సన్మానించుకొని వారి యొక్క ఆనాడు జరిగిన అనుభవాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాశి రాజు మనోజ్ కుమార్ సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య. వందేమాతరం అశోకు నెలకుదుటి కాశి. చిరుమామిళ్ల శ్రీనివాసరావు గంట వెంకట్రావు. బుర్ర వెంకట్రావు,కొత్త సాంబశివరావు,ముకపాటి నరసింహారావు, మునగంటి కామేశ్వరరావు లు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతులమీదుగా

# డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 13, మేజర్ న్యూస్ : జనవరి 19న నిర్వహించే కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తిచేసే సిద్ధం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జి జయ లక్ష్మి కి వివరించారు. సామాజిక న్యాయస్ఫూర్తికి ప్రతిరూపమైన 125 అడుగుల డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం ప్రారంభోత్సవ కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ నెల 19న జరగ జరగనున్న నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్లను శనివారం సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయలక్ష్మి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్యక్రమానికి ఏలూరు, పల్నాడు, కృష్ణ, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల నుండి సుమారు 80 వేలకు పైగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రానున్నారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ ప్లేస్ లను గుర్తించి ఏర్పాటు చేస్తున్నామన్నారు. పటిష్ట భద్రత కల్పిస్తున్నామని, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి అంబేద్కర్ స్మృతి వనం వరకు మహాత్మా గాంధీ రహదారిపై బారికేడింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసే విధంగా ఎల్ఈడి స్క్రీన్ లను నగరంలోని ప్రధాన కూడళ్ళు, ఎంజీ రోడ్డు లోను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో బహిరంగ సభ ఉంటుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి బస్సులపై ప్రజలు వస్తారని జిల్లాల వారీగా బస్సుల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమానికి వచ్చే



ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మధ్యాహ్నం లంచ్, స్నాక్స్,రాత్రి డిన్నర్ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్యం తదితర ఏర్పాట్లకు సంబంధించి అధికారులను ఇప్పటికే ఆదేశించామని కలెక్టర్ ఢిల్లీ రావు ప్రిన్సిపల్ సెక్రెటరీకి వివరించారు.

## వైసీపీకి మచిలీపట్నం ఎంపీ బాలశౌరి రాజీనామా

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో: అధికార వైసీపీలో రాజీనామాల పర్వం కొనసాగుతోంది. తాజాగా మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి శనివారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. తనకు ప్రాధాన్యత ఇవ్వట్లేదని అసంతృప్తిగా ఉన్న బాలశౌరి గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. రెండ్రోజుల్లో ఆయన జనసేనలో చేరే అవకాశముందని సమాచారం. రాజీనామా లేఖను పార్టీ అధినేత జగన్‌కు పంపినట్టు ఎంపీ తెలిపారు. గుంటూరులోని నివాసంలో ఉన్న బాలశౌరిని జనసేన నేతలు గాదె వెంకటేశ్వరరావు, బోనబోయిన శ్రీనివాస్ కలిశారు. పార్టీలో చేరికపై చర్చించినట్టు తెలుస్తోంది. రాజీనామా విషయం తెలుసుకున్న ఎంపీ అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు.



**ఎమ్మెల్యేలతో విభేదాలే కారణమా?**

ఎంపీ బాలశౌరికి మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని, పెడన ఎమ్మెల్యే, మంత్రి జోగి రమేష్‌కు మధ్య విభేదాలున్నాయి. ఆ రెండు నియోజకవర్గాల్లో ఏ కార్యక్రమం జరిగినా ఎంపీని దూరం పెడుతున్నారు. గతంలో మచిలీపట్నం పర్యటన సందర్భంగా ఎంపీని.. పేర్ని నాని వర్గీయులు అడ్డుకోవడం ఉద్రిక్తతకు దారి తీసింది. ఆ క్రమంలో పేర్ని నానిపై తీవ్ర విమర్శలు చేశారు. " పేర్ని నాని.. బందరు నీ అడ్డా కాదు. నీ ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. నన్ను మచిలీపట్నం రానీయకుండా చేస్తున్నారు. ఇకపై బందరులోనే ఉంటా.. కార్యక్రమాల్లో పాల్గొంటా. ఎవరేం చేస్తారో చూస్తా. ఎంపీ అంటే ఏమిటో చూపిస్తా" అని బహిరంగంగా వార్నింగ్ ఇచ్చారు.

పేర్ని నానిని మంత్రివర్గం నుంచి తొలగించడానికి బాలశౌరి కారణమని అప్పట్లో ప్రచారం జరిగింది. అలాగే మంత్రి జోగి రమేష్, బాలశౌరికి మధ్య వర్గపోరుహ నడుస్తోంది. దీంతో ఆయన పెడన నియోజకవర్గంలో అడుగుపెట్టలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు ప్రతి నియోజకవర్గంలోనూ ఎంపీ ఒక గ్రూపును తయారు చేసుకున్నారని ఆరోపణలున్నాయి. అవనిగడ్డ నియోజకవర్గంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎంపీ ఎదుటే ఆయన ముఖ్య అనుచరుడిపై స్థానిక ఎమ్మెల్యే, వైసీపీ శ్రేణులు దాడికి దిగారు. దీనికి తోడు అధిష్ఠానం మద్దతు కూడా బాలశౌరికి లభించకపోవడంతో ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తాజాగా పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల మార్పు నేపథ్యంలో ఆ పార్టీకి రాజీనామా చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# సంప్రదాయాలకు నిలయం భారతదేశం

గన్నవరం (ఉంగుటూరు), జనవరి13, మేజర్ న్యూస్ : ఆచారాలు సంప్రదాయాలకు నిలయం మన భారతదేశమని ఉంగుటూరు మండల యం.పీ.పీ వడ్డమూడి సరోజిని అన్నారు. సంక్రాంతి పండగ పురస్కరించుకొని గన్నవరం మండలం దావాజిగూడెం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఉంగుటూరు మండలం మాజీ వైస్ యం.పీ.పీ ఆర్నేపల్లి సింహాచలం సౌజన్యంతో ఉత్తరప్రదేశ్ ఐ ఏ యస్ కేడర్ కి చెందిన అడుసుమిల్లి వెంకట రాజమౌళి తల్లిదండ్రులు రామబ్రహ్మం, స్వర్గీయ లీలా రత్నకుమారి ల ఆశీస్సులతో శనివారం నాడు ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఉంగుటూరు మండలం యం.పీ.పీ వడ్డమూడి సరోజినీ మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో వివిధ సేవాకార్యక్రమాలు చెయ్యడమే కాకుండా గ్రామాల్లో పెద్ద పండగ సంక్రాంతి పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఆమె అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు, వృద్ధులకు, విద్యార్థులకు, వితంతువులకు అద్భుతమైన సేవలును అందించడమే కాకుండా స్పందన మానసిక వికాస కేంద్రం లో దివ్యాంగులకు ఉచితంగా విద్యా, వైద్య, రవాణా, భోజన సౌకర్యాలు ఏర్పాటు చెయ్యడం ఎంతో ప్రసంశనీయమని ఆమె అన్నారు. యువ నాయకుడు ఆర్నేపల్లి సింహాచలం సేవలను ప్రశంసలు అని యం.పీ.పీ.సరోజినీ అన్నారు. ఎస్.ఐ సూర్య శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామాల్లో కుటుంబ సభ్యులు అందరూ పండగ చేసుకొని ఆనందంగా ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలని ఐక్యమత్యంగా ఉండాలని ఆత్కూరు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించిన హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ ను ఉంగుటూరు మాజీ వైస్ యం.పీ.పీ ఆర్నేపల్లి సింహాచలంని ఆయన



అభినందనలు తెలిపారు. స్పందన లో మానసిక దివ్యాంగులకు సేవలు అద్భుతమంగా ఉందని అలాంటి సేవలు చెయ్యడం అత్మ సంతృప్తి కలుగుతుందని అదే జీవితానికి సార్థకత శ్రీనివాస్ అన్నారు. అనంతరం ముగ్గురు పోటీలలో ప్రథమ స్థానం బి.సందీప్ ద్వితీయ స్థానం పుష్ప తృతీయ స్థానం శిరీష నిలిచిన విజేతలకు బహుమతులు మెమెంట్ సర్టిఫికేట్స్ అతిథులు చేతులు మీదుగా అందించడం జరిగింది. ముగ్గులు పోటీలలో పాల్గొన్న మహిళలు అందరికీ ప్రత్యేక బహుమతులు ఇవ్వడం జరిగింది. ఆత్కూరు గ్రామస్థులు ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్, నాయకులు ఆర్నేపల్లి సింహాచలం కి గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రభాకర్, రాయి సరసారావు ఆత్కూరు సర్పంచ్ ఆశీర్వాదం, ఇ.ఓ సాయిబాబా, ముస్తాఫా ఆత్కూరు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## హిట్ అండ్ రన్ యాక్ట్‌ను రద్దు చేయాలి

**రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లనే బాధ్యులను చేయటం సరికాదు**

కంచికచర్ల జనవరి 13 మేజర్ న్యూస్ : హిట్ అండ్ రన్ కేసుల్లో ఏడేళ్ల జైలు శిక్ష, రూ. 10 లక్షల దాకా జరిమానా విధించేలా కేంద్రం తెచ్చిన చట్టంపై లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. శనివారం కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ చట్టం లారీ డ్రైవర్ల పాలిట శాపంగా మారింది అన్నారు రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లనే బాధ్యులను చేయడం సరికాదన్నారు. 90 శాతం ప్రమాదాలు మానవేతర కారణాలవల్లే జరుగుతున్నట్లు అనేక అధ్యయనాల్లో తేలిందన్నారు. కానీ కేంద్రం ప్రతిపక్షాలను పార్లమెంట్ నుంచి బయటకు గెంటేసి ఈ బిల్లును పాస్ చేయించిందని ఆరోపించారు. ఇప్పటికైనా ఈ యాక్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జయహో రథసారథి డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి వాసు, కమిటీ సభ్యుడు షేక్ ఖాజా,, లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

## చక్రపాణి జ్ఞాపకార్థంతో బల్లలు ఏర్పాటు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : తోట చక్రపాణి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 20 వేల రూపాయల విలువ గల 5 సిమెంటు బల్లలను ఏర్పాటు చేశారు. శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు తండ్రి చక్రపాణి జ్ఞాపకార్థం శనివారం మండల పరిధిలోని మోదుమూడి, రామకోటిపురం గ్రామాల్లోని పలు ప్రాంతాల్లో సిమెంటు బల్లలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు ఆ ప్రాంతాల్లో సిమెంటు బల్లలు ఎవ్వరూ ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి సమయాల్లో గ్రామస్తులు కొద్ది సేపు నిలబడే మాట మంతి పంచుకుని ఎవరి గృహాలకు వారు చేరేవారు. ఈ బల్లల ఏర్పాటుతో కొద్ది సేపు కుర్చుని మాట్లాడుకునే అవకాశం దొరుకుతుందని ఆ ప్రాంత గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తోట శ్యామ్ కృష్ణ సాయి ధీరజ్, నరసింహా నాయుడు, బచ్చు ఆదినారాయణరావు, సనకా బుల్లయ్య, ముత్తారెడ్డి వెంకటేశ్వరరావు, బచ్చు శ్రీను, పులిగడ్డ చంద్రం, మేరుగు ప్రసాద్, గరికిపాటి కుటుంబరావులు తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు ఇవ్వకుండా ఎన్నాళ్ళు ఈ వెట్టిచాకిరి




గుడివాడ, మేజర్ న్యూస్: శ్రమకు తగ్గా జీతాలు ఇవ్వకుండా ప్రతీ ప్రభుత్వం కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకోవడం విడ్డూరమని ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ తాతయ్య ఆగ్రహించారు. ఎన్టీఓహోమ్ లోని కోటారి నరసింహారావు ప్రాంగణంలో గుడివాడ నియోజకవర్గ ఏఐటీయూసీ 4వ మహాసభను ముఠావర్కర్స్ యూనియన్ నాయకులు దుంపల నరసింహారావు అధ్యక్షతన శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ కార్మికులు ఎన్నో పోరాటాల వలన సాధించుకున్న హక్కులను ప్రస్తుత ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ధ్వజమెత్తారు. సమానపనికి సమాన వేతనం అందివ్వాల్సిన ప్రభుత్వాలు న్యాయబద్ధమైన హక్కులను కార్మికులు పోరాటాలు చేస్తే నియంతృత్వ పోకడలతో అడ్డుకోవడం విడ్డూరమన్నారు. మున్సిపల్, మెడికల్, అంగన్వాడీ, ఎస్ఎస్ఏ, ఇలా పలుశాఖల్లో కార్మికులు, చిరు ఉద్యోగులు సమాన పనికి సమాన వేతనం కోసం ఆందోళనపడం చేపడితే కర్కశంగా అరెస్టులు చేయడం నియంతృత్వ పోకడలకు నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్నిశాఖల్లోని కార్మికులు, చిరుద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇచ్చి మెడికల్, ఈఎస్ఐ, ఈపీఎఫ్‌ను వర్తింపజేయాలన్నారు. జీవోప్స్ ఇళ్లు కేటాయించి, ప్రమాదవశాత్తు చనిపోతే పరిహారం ఇవ్వడంతో పాటు, కుటుంబ సభ్యులకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నియోజక వర్గ కన్వీనర్ గూడపాటి ప్రకాష్, కో కన్వీనర్ చింతలూరి సత్యన్నారాయణ, ఆర్టీసీ, మున్సిపల్ యూనియన్ నాయకులు రంగారావు, శివకుమార్ పాల్గొన్నారు.

# వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది

**సీఎం ఒత్తిడితోనే చంద్రబాబుపై కేసు**

**చంద్రబాబు మద్దతుగా 70 దేశాలలో ప్రదర్శనలు**

**తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు**



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** అధికార వైసిపికి ఓటమి భయం పట్టుకుందని, సీఎం జగన్మోహన్ రెడ్డి సిఐడిని తన గుప్పిట్లో పెట్టుకుని చంద్రబాబుని రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమంగా కేసులు నమోదు చేయించారని తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు ఆరోపించారు. తెలుగుదేశం పార్టీకి,అధినేత చంద్రబాబు కు ప్రజల నుంచి విశేష స్పందనకు ఓర్వలేక జగ న్మోహన్ రెడ్డి ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతుందన్నారు. జగన్ అరాచకం పాలన, దాడులు, దౌర్జన్యాలపై ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతుం దన్నారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు జగన్మోహన్ రెడ్డి తీరును, పెత్తం దారి పోకడలను వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలే బహిరంగంగా ఎండగడు తున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ జేబు సంస్థ అయిన సీఐడీని అడ్డం పెట్టుకొని చంద్రబాబునాయుడు పై కక్ష సాధింపు చర్యలకు, నీలి మీడియాలో దుష్ప్రచారాలకు దిగుతున్నారని మం డిపడ్డారు. తన పార్టీ ఎమ్మెల్యేల, ఎంపీల అసమ్మతిని కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. జగన్ ఒత్తిడితో సీబీఐ నమోదు చేసిన కేసుల్లో చంద్రబాబు వ్యక్తిగతంగా ఆర్థిక ప్రయోజనం పొందినట్టు సీఐడీ ఎలాంటి ఆధారాలను కోర్టుకు చూపలేకపోయిందని హైకోర్టు వ్యాఖ్యానించి బెయిల్ మంజూరు చేసిందని గుర్తు చేశారు. జగన్ తీరుతో ఒక్కొక్క ఎమ్మెల్యే, ఎంపీలు పక్క చూపులు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. తీవ్ర నేరారోపణలకు సంబంధించి జగన్ రెడ్డిపై 38 కేసులు నమోదైవున్నాయన్నారు. చంద్రబాబును 53 రోజులు అక్రమంగా జైల్లో పేడితే ఆయన చేసిన అభివృద్ధిపై దేశ వ్యాప్తంగా చర్చ జరిగిందని ప్రపంచ వ్యాప్తంగా 70 దేశాలలో సంఘీభావ ప్రదర్శనలు జరిగాయన్నారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి, అక్రమాలను పలు సందర్భాల్లో న్యాయమూర్తులు కోర్టులు తప్పుబట్టాయన్నారు. మీరు 43 వేల కోట్లు ఎలా సంపాదించారని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆల్తాబ్ ఆలం ప్రశ్నించారని గుర్తు చేశారు. నా సర్వీస్ లో ఇటువంటి కుంభకోణం చూడ లేదు, ఇన్ని కోణాలున్న కేసు చూడలేదని సీబీఐ మాజీ డైరెక్టర్ వ్యాఖ్యానించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవస్థానంలో ముగిసిన మండల, మకర జ్యోతి ఉత్సవాలు





**ముగింపు వేడుకల్లో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించిన టీడీపీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము**

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ బంటుమిల్లి రోడ్డులో వేంచేసిన అయ్యప్ప స్వామి వారి ఆలయంలో మండల, మకర జ్యోతి మహోత్సవాలు శనివారంతో ముగిశాయి. దేవస్థాన అన్నదాన కమిటీ సభ్యులతో కలిసి గుడివాడ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వెనిగండ్ల రాము ముగింపు వేడుకల్లో పాల్గొని స్వా మివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్షాదారులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వామివారి ఆశీస్సులతో 60 రోజులపాటు, ఉత్సవాలు విజయవంతంగా ముగియడం సంతోషకరమన్నారు. గుడివాడ నియోజకవర్గంలో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పార్టీ పరంగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా సహకరిస్తానని రాము చెప్పారు. 60 రోజుల పాటు సర్వమాలాదారులకు దేవస్థానంలో జరిగిన అన్నప్రసాద కార్యక్రమ నిర్వహణకు సహకరించిన రాముకు దేవస్థాన అన్నదాన కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం దేవస్థాన తాంత్రి ఎంవీ కృష్ణన్‌ను పట్టువస్త్రాలతో, వెనిగండ్ల సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్వామి అయ్యప్ప స్వామి వారి దేవస్థాన అన్నదాన కమిటీ సభ్యులు కొత్త వీరయ్య, టివి సుబ్బారావు, కొల్లిపర సాయి వెంకటరమణ, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కృష్ణాజిల్లా అధ్యక్షులు యక్కలీ మణిదీప్, రాష్ట్ర నాయకులు కోన శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## దూకుడు పెంచిన గ్రూపు సేవలు





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** చైల్డ్ హుడ్ గ్రూపు స్వచ్ఛంద సేవా సంస్థగా అవతరించి సేవా కార్యక్రమాలను ముమ్మరం చేసింది. చైల్డ్ హుడ్ గ్రూప్ సభ్యులుగా 1981-1984 సంవత్సరాల కాలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు 4 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలపై దృష్టి సారించి సేవలందిస్తూ వచ్చారు. ఈ సందర్భంగా గత సంవత్సరం డిసెంబర్ నెలలో చైల్డ్ హుడ్ స్వచ్ఛంద సంస్థగా అవతరించి సామాజిక సేవే మా లక్ష్యంగా సేవా కార్యక్రమాలను విస్తృత పరిచారు. ఇందులో భాగంగా శనివారం ఎన్.జి.ఓస్ కార్యాలయం ఆవరణలో సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన బాడీ ప్రమాణ స్వీకారోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అవనిగడ్డ సివారు బందలాయిచెరువుకు చెందిన ఘంటా తనూజ బిటెక్ మొదటి సంవత్సరం మచిలీపట్నంలో అభ్యసిస్తూండగా బస్సు చార్జీల నిమిత్తం ఇబ్బందులు ఎదుర్కోనుండటంతో సంస్థ దృష్టికి రావడంతో 12వేల రూపాయల నగదును తనూజకు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు మత్తి శ్రీనివాసరావు, డి లీలా కృష్ణ, సింహాద్రి రత్నారావులు అందచేయగా గ్రూపు సభ్యులు, తదితరులు పాల్గొని అందచేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గత 4 సంవత్సరాలుగా 25 లక్షల రూపాయల పైబడి నిర్వహించిన సేవా కార్యక్రమాలను వివరించారు. కరోనా కష్టకాలంలో సైతం మెడికల్ క్యాంప్‌లు నిర్వహించడం, శిథిలమైన అపర కర్మ శాలకు మరమత్తులు, నిరుపేద సరస్వతి పుత్రులకు ఆర్థిక సాయం, అగ్ని ప్రమాద బాధితులకు, అనారోగ్య బాధితులకు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. వేసవిలో పులిగడ్డ, అవనిగడ్డ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, లంకమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల్లో పానకం పంపిణీ, ఎస్.టి. కాలనీ, ఆసుపత్రిలోని రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలను చేయడం జరిగిందని, ఇక మీదట ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సాహం అందచేయడం, నిరుపేద విద్యార్థులకు చదువు నిమిత్తం ఆర్థిక సహాయం, సామాజిక కార్యక్రమాల్లో సేవా భావంతో తన వంతు సహాయం అందించడం, చేతి వృత్తుల వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, ప్రకృతి, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రతలపై అవగాహన సదస్సులు, గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు కొండవీటి తులసీరావ్, జాయింట్ సెక్రటరీ అల్లపర్తి గోపాలకృష్ణమూర్తి, ట్రెజరర్ కుందేటి రత్నాకర్, సభ్యులు మోపిదేవి శ్రీను, అన్నపరెడ్డి కృష్ణ, సామర్ల మల్లిఖార్జునరావు, బండె శ్రీనులతో పాటు పలువురు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

**తెలుగు ప్రజలంతా 'భోగి' భోగభాగ్యాలతో**

## సంక్రాంతి జరుపుకోవాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రజలంతా 'భోగి' భోగభాగ్యాలతో 'సంక్రాంతి' సంపదలతో 'కనుమ' కనువిందుగా జరుపుకోవాలని తాను మనస్ఫూర్తిగా కోరుకొంటున్నట్లు మాజీ మంత్రి, కృష్ణాజిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని నాని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన తన కార్యాలయం నుంచి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి అని అన్నారు. సంక్రాంతి పండుగ సంబరాలతో తెలుగులోగిళ్లు శుభాలకు, సుఖ సంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. తెలుగు వారి అతి ముఖ్యమైన పండుగలలో మకర సంక్రాంతి ఒకటని మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని అన్నారు. సంక్రాంతి వచ్చిందంటే చాలు, ఊరు కొత్త సందడిని సంతరించుకుంటుందన్నారు. ఎక్కడెక్కడ ఉన్న వాళ్ళు మళ్ళీ తమ స్వంత ప్రాంతాలకు చేరుకుంటారన్నారు. ఇంటికి చేరిన ధాన్యపు సిరులు, ఇంటి ముందు రంగవల్లులు, వాటి మధ్యలో గోబ్బెమ్మలు, హరిదాసుల ఆలాపనలు, ముంగిట నిలిచిన బసవన్నలు, పిండి వంటలు, గాలి పటాలు, చిన్న పిల్లల కేరింతలు, కొత్త అల్లుళ్ళ కొంటెతనాలు, పందేలరాయుళ్ళ ఆర్భాటాలతో సంక్రాంతో శోభ వెల్లివిరుస్తుందన్నారు. భోగి సంక్రాంతి కనుమ మూడు పర్వ దినాలు అందించే జ్ఞాపకాలు సంవత్సరానికి సరిపడా మిగులుతాయన్నారు. ఇంతటి గొప్ప పర్వదినాలలో కరోనా జె వన్ రూపంలో మళ్లీ వ్యాపిస్తున్న విషయం జ్ఞాపకం పెట్టుకోవాలని సూచించారు. తెలుగు ప్రజలందరూ సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని నాని కోరారు.

## 100 కుటుంబాలకి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఆమంచి లక్ష్మీ స్రవంతి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండగ సందర్భంగా రుద్ర హస్తా ఫౌండేషన్ తరపున రుద్ర హస్తా ఫౌండేషన్ చైర్మన్ ఆమంచి లక్ష్మీ స్రవంతి మచిలీపట్నం యానాదులు కాలనీలో 100 కుటుంబాలకి నెలకి సరిపడా నిత్యవసర సరుకులు బియ్యంతో సహా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా తను ఎంతో మందికి సేవ చేశానని పేద ప్రజలకు పిల్లలకి సేవ చేయాలనే మంచి ఉద్దేశంతో తనకు పిల్లలు కూడా వద్దు అనుకుని చదువుకోలేని పేద విద్యార్థుల్ని దత్తత తీసుకుని మరీ చదివిస్తున్నారు ఇక ముందు కూడా దేవుడు సహకరిస్తే చేస్తూనే ఉంటానని ఆవిడ తెలిపారు. ఇప్పటివరకు 1500 కు పైగా పేద వారికి తన సొంత ఖర్చుతో ఆపరేషన్ చేయించారు అంతేకాకుండా 1000 మందికి పైగా విద్యార్థులు దత్తత తీసుకొని తన సొంత ఖర్చులతో చదివిస్తున్నారు ఇప్పుడు మచిలీపట్నంలో సంక్రాంతి పండుగ అందరూ ఆనందంగా జరుపుకోవాలని యానాదులు కాలనీ దత్తత తీసుకుంటానని ప్రతి పేదవాడు పండుగ రోజు సంతోషంగా ఉండాలని కడుపునిండా తినాలని నెలకి సరిపడా నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కాళింగి శివ, వేపాశెట్టి విజయ్, వేపాశెట్టి రాము, తోట రవి, ఏనుగు సాగర్, గరికపాటి ఆంజనేయులు మరీదు నాని పిప్పల వెంకటేశ్వర పాల్గొన్నారు.

## రైతులు పడరాని పాట్లు పడుతున్నారు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రైతులు సాగు నీటి కోసం పంట కాలువల్లో నీరు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. దివిసీమలో రెండవ పంటగా అపరాల సాగు చేస్తుండగా క్రిమిసంహారిక మందులు పిచికారి చేసేందుకు నీరు లేకపోవడంతో ట్రాక్టర్‌లో పీపాలను ఏర్పాటు చేసుకుని నీటిని తరలించుకుంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా జనవరి నెలలో సాగు కాలువల ద్వారా నీరు లేకపోవడం ఇదే ప్రథమం కావడంతో రైతులు ఎన్నో కష్టనష్టాలను ఓర్చి క్రిమిసంహారిక మందుల పిచికారికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటు పంటను రక్షించుకునే ప్రయత్నాలను చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు నీరు అందక రైతులు పంట కాలువలపై గడపగా, నేడు అదే సాగు నీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారు. జలాశయాల్లో నీటి మట్టం సాధారణ నీటి మట్టం కన్నా భారీగా తక్కువ అవ్వడంతో ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళన చెందుతున్నారు.